POSTAL REG NO GDP-38/2017-2019

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి 3 | సంచిక 6

వార్షిక చందా 300/-రూ॥

బదర్ తెలుగు వార పత్రిక

The Weekly BADAR Qadian Telugu

www.akhbarbadrqadian.in

08 ఫిబ్రవరి 2018, 22 రబీఉస్సాని 1439 హి.ఖ, 08 తబ్లీఘ్ 1397, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ۔

**నిశ్చయముగా గుర్తుంచుకొనుడు, శ్రద్ధతో ఆలకించుడు, నా ఆత్మ నాశనమయ్యే ఆత్మ కాదు. నా భాగ్యములో అపజయమనేదే లిఖించబడలేదు. నాకు ఎంతో స్వచ్ఛతను, ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది, వాటి ముందు పర్వతాలు కూడ వృధాయే.**

**ఉపదేశములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

" ఓ అవివేకులారా! అంధులారా! నా కన్న పూర్వం ఏ సజ్జనుడు నష్టపోయాడని నేను నష్టపోవుదును. ఏ సత్యవంతున్ని అల్లాహ్ తాలా అవమానించి నాశనం చేశాడని నన్ను నాశనం చేయును. నిశ్చయముగా గుర్తుంచుకొనుడు, శ్రద్ధతో ఆలకించుడు, నా ఆత్మ నాశనమయ్యే ఆత్మ కాదు. నా భాగ్యములో అపజయమనేదే లిఖించబడలేదు. నాకు ఎంతో స్వచ్ఛతను, ధైర్యాన్ని ఇవ్వడం జరిగింది, వాటి ముందు పర్వతాలు కూడ వృధాయే. నేను ఏ సమస్యను లెక్కచేయను. నేను ఒంటరిగానే ఉన్నాను, ఒంటరిగా ఉన్నందుకు నాకు ఎవరిపై కోపం లేదు. దేవుడు నన్ను వదిలి వేయునా? ఎన్నడు వదిలి వేయడు. అతడు నాకు నష్టాన్ని కల్గించునా? ఎన్నడు కల్గించడు. శత్రువులు అవమానించ బడుదురు. అసూయ పరులు సిగ్గుతో తలలు దించుకొందరు. దేవుడు తన దాసునికి అన్ని రంగాలలో విజయాన్ని చేకూర్చును. నేను అతనితో, అతడు నాతో ఉన్నాడు. మా బంధాన్ని ఏదియు తెంపలేదు. "

(అన్వారుల్ ఇస్లాం, రూహానీ ఖజాయిన్ సంపుటి 9, పుట 23)

**(123వ జల్సా సాలాన ఖాదియాన్ యొక్క సంక్షిప్త నివేదిక. (ప్రారంభరీత్య 126వ జల్సా)**

## అహ్మదియ్య కేంద్రమైన ఖాదియాన్ దారుల్ అమాన్‌లో విజయవంతముగా, శుభప్రధముగా 123వ వార్షిక జల్సా నిర్వాహణ.

**ముస్లిం టెలివిజన్ ఆఫ్ అహ్మదియ్య ద్వారా జల్సాలో పాల్గొన్న వారిని ఉద్దేశించి జల్సా ముగింపు కార్యక్రమములో ప్రత్యక్ష ప్రసారంలో సయద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ప్రసంగం.**
**+ 44 దేశాల ప్రతినిధులు, 20,48 మంది అహ్మదీయ సభ్యులు జల్సాలో పాల్గొనడం.**
**తహజ్జుద్ నమాజ్, పవిత్ర ఖురాఆన్ బోధనలు, దైవనామ స్మరణలతో, ఉలమాల ఉపన్యాసాలతో అలరించిన వాతావరణం.**

(గత సంచిక తరువాత)

జల్సా సాలాన పనులన్ని చక్కబెట్టుటకు సుమారు రెండు దజన్లకుపై బడి శాఖలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో అన్ని శాఖలకు చెందిన పదవి దారులు, వారి ఉప పదవి దారులు, సేవకులు అందరు పాల్గొన్నారు. గౌ॥ నాజిర్ ఆలా గారు వారిని ఉద్దేశించి ఇలా మాట్లాడారు. కార్య కర్తల సమావేశం మరియు నిర్వాహణ ఏర్పాట్ల పరిశీలన జల్సా కార్యక్రమాలలో అన్నింటి కన్న ముఖ్యమైన కార్యక్రమముగా చెప్పుకోవచ్చు. హుజూర్ అన్వర్ ఇక్కడ ఉన్నచో వారు స్వయముగా పరిశీలన చేసేవారు. ఇతర పనులలో తమ ప్రతినిధులను నియమించేవారు.

మరల వారు సేవకులను ఉద్దేశించి ఇలా సంభాషించిరి: సేవకులందరు తమ తమ బాధ్యతలను ఎంతో పటిష్టముగా నిర్వహించవలెను. ఒకవేళ అర్ధ రాత్రి వరకు పనులు చేసినను ఉదయం వేళ నమాజ్‌కు తప్పకుండా రావలెను. ప్రత్యేకించి దుఆలు అధికముగా చేయగలరు. అల్లాహ్ తాలా సంతోషించినచో అతిథులు కూడ ఆనందించెదరు.

మరల వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశములను ఆధారము చేసుకొని, ఆతిథ్య ప్రాముఖ్యతను గూర్చి సేవకులకు సూచనలు ఇచ్చిరి. అదే విధముగా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి ఆతిథ్య ఆంశంపై సూచించిన సూచనలను చదువి వినిపించిరి.

ఈ కార్యక్రమములో గౌ॥ షోఅయిబ్ గారు, జల్సా సాలాన అధికారులు, గౌ॥ ముజప్ఫర్ అహ్మద్ నాసిర్ గారు, వేదిక అధ్యక్షుల వారు. గౌ॥ కే. తారిఖ్ అహ్మద్ గారు సేవ కార్యక్రమాల అధికారులు మరియు ఉప అధికారులు, కార్యకర్తలు, సేవకులు తమ శాఖల పరంగా వరస క్రమములో నిలబడి పాల్గొన్నారు.

సుమారు 20 నిమిషాల తరువాత గౌ॥ నాజిర్ ఆలా గారు దుఆ చేయించి కార్యక్రమాన్ని ముగించిరి. కార్యక్రమము ముగిసిన తరువాత నాజిర్ ఆలా గారు పూర్తి స్థాయిలో ఒక్కొక్క ప్రాంతాన్ని , ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించిరి.

( డిసెంబర్ 29, 2017 వ తేది, జుమ రోజు నాటి కార్యక్రమములు)

సుదూర ప్రాంతాల నుండి వచ్చిన అహ్మదీయులు ఉదయం వేళ త్వర త్వరగా జల్సా ప్రాంగణంలోకి చేరి దుఆలు చేసుకుంటు ముందు వరసలో కూర్చోవడం ప్రారంభించారు. వారిలో గల విశ్వాస ఉత్సాహం తక్బీరులు మారుమ్రోగగా, అంతకు రెట్టింపు ఉత్సాహంతో అల్లాహ్ అక్బర్ అనే నినాదాలతో జల్సా ప్రాంగణం మొత్తం మారుమ్రోగించిరి. **(రాబోవు సంచికలో)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రొప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం:- (నాలుగవ భాగం)**

**వ్యాసం: దైవ మార్గములో ఖర్చు చేయుడం.**

వ్యాసకర్త: **మౌలాన అతావుల్ ముజీబ్ రాషిద్**

(ఇమాం మస్జిద్ ఫజల్ లండన్)

(గత సంచిక తరువాత)

సయ్యద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఇలా ప్రసంగించిరి:

“ఇది హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలము, ఈ కాలంలో ఆర్థిక పరమైన త్యాగంతో జిహాద్ చేయవలసి ఉన్నది. ఎందుకనగా ఈ త్యాగం చేయకుండా ఇస్లాంపై గల ఆరోపణలను ఖండించుటకు తగిన లెటరేచర్‌లను ప్రచురించలేము, పవిత్ర ఖుర్‌ఆన్‌ను వివిధ భాషలలో అనువాదించలేము. అనువాదించిన పవిత్ర ఖుర్‌ఆన్‌ను ప్రపంచ నలుమూలల వరకు వ్యాపింప చేయలేము. మిషన్‌హౌజ్‌లను నిర్మించలేము. మురబ్బి మరియు ముబల్లిఘ్‌లను తయారు చేయలేము. తయారు చేయబడిన మురబ్బీలను, ముబల్లిఘ్‌లను వివిధ ప్రాంతాలకు పంపించలేము. మస్జిద్‌లను నిర్మించలేము. పాఠశాలలు, కళాశాలలు నిర్మించి వాటి ద్వారా పేద పిల్లలకు విద్యాబుద్ధులు చెప్పించలేము. ఆసుపత్రిల ద్వారా బాధిత కుటుంబాలకు వైద్యం అందించలేము. మానవ సేవ చేయలేకపోవుదుము. ప్రపంచములోని ప్రతి మూలలో ఉన్న ప్రతి వ్యక్తి వరకు ఇస్లాం సందేశము చేరనంత వరకు, పేదవారి అవసరాలను తీర్చుటకు ఒక ప్రక్కా ప్రణాళికను అమలు చేయనంత వరకు ఈ ఆర్థిక పరమైన జిహాద్ కొనసాగుతుండాలి. కావున తమ తమ సామార్థ్యములను అనుగుణముగా ప్రతి అహ్మది ఈ జిహాద్‌లో భాగస్వామ్యులు కావాలి.” (జుమఅ ప్రసంగం, మార్చి 31, 2006, ప్రచురణ అల్ ఫజల్ లండన్ 21 ఎప్రిల్ 2006, పుట 6)

**విశ్వసనీయత గల ఆర్థిక త్యాగాల సంఘటనల ఉదాహరణలు:**

దేవుని ఆదేశమును ఆలకించి ప్రభావితం చెందుతూ తమ జీవితమును ఒక్క క్షణములో మార్చుకునే లక్షణముతో అల్లాహ్ తాలా మానవున్ని సృష్టించెను. హజ్రత్ ఉమర్ (ర) ను గూర్చి కాన వఖాఫన ఇన్‌దల్ ఖుర్‌ఆన్ అనగా పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తిని ఆలకించిన వెంటనే ఆచరించేవారు, ఇతర ఆలోచనల నుండి వదిలివేసేవారు. హజ్రత్ అబూబకర్ (ర) నోటి వెంట వమా ముహమ్మదున్ ఇల్లా రసూలున్ ఖద్ ఖలత్ మిన్ ఖబ్లిహి ర్రుసుల్. (ఆలే ఇమ్రాన్ :145). అనే పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తిని విన్న తరువాత హజ్రత్ ఉమర్ (ర) పరిస్థితి ఎలా మారింది?. తల తీస్తానన్న ఖడ్గం చేతిలో నుండి జారిపోయినది. స్వయముగా నిలబడలేక పోయిరి. కొన్ని సార్లు ప్రవక్త (స) ప్రవచనములు వారి చెవిలో పడగానే వారి జీవితంలో ఒక గొప్ప పరివర్తనవ జరుగుతుంది. వీధిలో నడుస్తున్న అనుచరుడి చెవిలో “కూర్చొనుము” అనే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశ పదజాలం పడగానే, ప్రతక్ష్యముగా ఆ అనుచరుడు ఉద్దేశింపబకున్నను, వెంటనే నేలపై కూర్చొనెను. మధ్యపానం విచ్చల విడిగా కొనసాగుచున్న రోజులవి.“ నేటి నుండి మధ్యపానం నిషేదించబడినది” అనే చాటింపును వినగానే, మత్తులో ఉన్న కూడ అనుచరులు లేచి మధ్యం గల కుండలనన్నింటిని కర్రలతో ముక్కలు ముక్కలు చేసిరి. వాస్తవవానికి సత్కార్యములో ప్రతి విశ్వాసి ఈ విశ్వాస ప్రామాణికమును పొందుటకు ప్రయత్నించవలెను. ఈ ఉద్దేశంతోనే ప్రతి ఉపన్యాసంలో పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తులను, అహదీస్‌లను, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశమును క్రోడీకరించడం జరుగుతుంది. ఫలితముగా విశ్వాసుల హృదయాలలో పవిత్రతో పాటు ఒక నూతన ఉత్సాహం ఒరవడుతుంది..... ఒక్కొక్కసారి క్రియాత్మక ఉదాహరణల ద్వారా మానవుడు ప్రభావితుడై సద్గుణమును అలవర్చుకొనును.

మానవుడు స్వాభావికముగా ఉదాహరణలను కోరుకుంటాడు. ఇతరుల పుణ్య కార్యకలాపాల ఫలితాల వలన అతని హృదయంలో పుణ్య కార్యాలోచనలు ప్రేరేపితమగును. అతనిని కూడ అందుకు అనుగుణముగా నడుచుకొనుటకు అవి దోహదపడుతాయి. పరమ పావన సందేశహరుడు కూడ “ ఇతరుల సత్కార్యముల నుండి గుణపాఠంను ఆశించు వ్యక్తి నిజముగా అదృష్టవంతుడు.” అని సెలవిచ్చెను. ఈ అమూల్యమైన సిద్ధాంతము దృష్య ఆర్థిక త్యాగాల కొన్ని ఉదాహరణలను “ బహుశా ఎవరో ఒకరి హృదయంలో నా భావం ప్రభావం చూపును” అనే నమ్మకం, దుఆతో నేను మీ ముందు ప్రస్తావించెదను.

**మొదటి శకములోని కొన్ని ఉదాహరణలు:**

రండి! ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తేజస్సును తమ కన్నులతో వీక్షించు భాగ్యమును పొంది, వారి (స) సాన్నిహిత్యం ద్వారా అనుగ్రహం పొంది, వారు (స) చూపిన మార్గదర్శనమునకు అనుగుణముగా తమ జీవితాలను మలచుకొని వారందరు ఆకాశములోని నక్షత్రముల వలే మిరిమిట్లు గొల్పుచూ కనువిందు చేసే ఆ సహబ రిజ్వానుల్లాహ్ అలైహిం అజ్మయీన్‌ల ఉదాహరణలతోనే ఈ ఘట్టమును ప్రారంభించెదము. వీరు ఎంతటి అదృష్టవంతులనగా, వీరితో అల్లాహ్ తాలా సంతృప్తి చెందను, వీరు అల్లాహ్ తాలాతో సంతృప్తి చెందిరి. వీరి నడవడికను శాశ్వత మార్గదర్శనమని పరమ పవిత్రుడైన సందేశహరుడు (స) బోధించిరి.

దైవ మార్గములో ఖర్చు చేయు సంఘటనలతో ఇస్లాం చరిత్ర మొత్తము నిండి యున్నది. అనుచర వర్గీయులు ఈ ఇస్లాం బోధనపై ఎంతగా ఆచరించి చూపినారనగా ప్రపంచములోనే వారికి ఉదాహరణలు మరెక్కడ లభించవు. హజ్రత్ ఉమర్ (ర) ఒక యుద్ధసమయంలో తమ సగం ఆస్తిని అప్పగించి నేను అందరి కన్న ఎక్కువ పుణ్యమును సాధించుకున్నాను అని ఆలోచించసాగెను. మరి కొంత సమయంలో హజ్రత్ అబూబకర్ (ర) తన సంపదనంతయు హుజూర్ గారి సన్నిదిలో అప్పగించిరి.

దైవమార్గములో ఖర్చుచేయు విషయంలో ఒకరితో ఒకరు పోటిపడే లక్షణంను అనుచర వర్గీయులు మన ప్రియతమ నాయకులు, ప్రపంచ సంబోధకుడు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా నేర్చుకొనిరి. హుజూర్ (స) గారే వారి హృదయాలలో పరిశుద్ధతను కల్పించిరి. అంతేగాకా దైవమార్గంలో అసంఖ్యాకముగా ధనమును త్యాగం చేయు విత్తనమును వారి హృదయాలలో నాటిరి. ఈ విత్తనం ఫలములను అందించినప్పుడు, మరియు దైవమార్గములో ఖర్చు చేయు సంఘటనలు, త్యాగాల స్ఫూర్తి హుజూర్ (స) దృష్టికి వచ్చినచో వారి (స) శుభప్రదమైన ముఖము ఆనందముతో వెలుగులు జిమ్మినట్లు కనిపించేది. ఒక రైతు తాను వెదజల్లిన విత్తనాలు మొలకెత్తి పచ్చదనంతో నిండియున్నచో ఏ విధముగా ఆనందించునో, అంతకు రెట్టింపుగా వారు (స) ఆనందించేవారు. అందుకు తగిన ఒక ఉదాహరణ మీ ముందు ప్రవేశపెట్టెదను.

హజ్రత్ జరీర్ (ర) ఇలా ఉల్లేఖించిరి. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి కొందరు పేదవారు వచ్చిరి. వారి కాళ్ళకు చెప్పులు లేకుండెను. కప్పుకోవడానికి దుస్తువులు లేకుండెను. వారి పరిస్థితి చూసి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కలత చెందిరి. సహబాలను ప్రోగుచేసి ప్రసంగించిరి. వారి కోసం దాన ధార్మలు చేయమని ప్రోత్సహించిరి. సహబాలు, దీనార్, దిరహం, దుస్తువులు, జొన్నలు, ఖర్జూర పండ్లు మొ॥నవి ఆ పేదవారికి దానము చేసిరి. రెండు కుప్పల దుస్తువులు, ధాన్యము ప్రోగు అయినాయి. హజ్రత్ జరీర్ (ర) మరల ఇట్లనిరి: ఈ దృశ్యాన్ని చూసిన తరువాత ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బంగారపు డాలు మెరిసినట్లు ఆనంద భరితముగా ఉండిరి.

(సహి ముస్లిం, కితాబుజ్జకాత్, బాబ్ అల్ హస్ అలస్సదఖతి)

పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క ఈ సూక్తి “లన్‌త నాలు బిర్ర అత్తా తున్ఫికూ మిమ్మా తుహిబ్బూన్ ” (ఆలే ఇమ్రాన్ : 93) అనగా “ మీకు అత్యంత ప్రీతికరమైన దానిని త్యాగము చేయనంత వరకు మీరు పుణ్యమును ఎన్నడు పొందలేరు.” అవతరించిన తరువాత విధేయత గల అనుచరుల (సహబాల) చర్యను ఒక్కసారి వీక్షించండి, వారు తమ అత్యంత ప్రియమైన ప్రతి వస్తువును వారు దైవ మార్గములో ఖర్చు చేయుటకు నిశ్చయించుకున్నారని చూపరులు భావించుకొందురు. మదీన పట్టణంలో అందరికన్న ఎక్కువ తోటలు హజ్రత్ తలహ్ (ర) గారికి ఉండేవి. బైరిహా అనే ఒక తోట వారికి అత్యంత ప్రియమైనది. ఆ తోట మస్జిద్ నబ్వీకి సమీపంలో ఉన్నది. హుజూర్ (స) పదే పదే ఆ తోటకు వెళ్ళేవారు. ఆ తోటలో వీచే చల్లటి గాలి, తీయని మంచినీరును హుజూర్ (స) ఎంతగానో ఇష్టపడేవారు. ఈ సూక్తి అవతరించిన వెంటనే హజ్రత్ అబూ తలహ్ (ర) దైవ మార్గములో ఆ తోటను అంకితం చేసిరి.

హజ్రత్ ఇబ్నే ఉమర్ (ర) ఇలా తెల్పిరి: ఈ సూక్తి అవతరించినప్పుడు నాకు అత్యంత ప్రీతి కరమైన వస్తువు ఏమిటి? అని నేను ఆలోచించసాగాను. రోమ్ దేశానికి చెందిన నా (బానిసరాలు) సేవకురాలిపై నాకు అమితమైన ప్రేమ ఉన్నదని భావించి, వెంటనే నేను ఆ సేవకురాలికి స్వతంత్రమును కల్పించాను.

(హిలతుల్ అవ్‌లియా, సంపుటి 1, పుట 295).

**(రాబోవు సంచికలో)**

# జుమా ప్రసంగము

అల్లాహ్ తఆలా కృపానుసారము నేడు వార్షిక సభ ఖాదియాన్ మొదలైనది. అక్కడ మూడు రోజులు సురక్షితముగా సభలు జరుగవలెనని, జమాఅత్ వినమ్రులు ఏ ఉద్దేశముతో ఈ సభలో పాల్గొంటున్నారో ఆ ఉద్దేశమును పొందువారు కావాలని దుఆలు చేయగలరు. అల్లాహ్ తఆలా ఆస్థానములో దుఆలు చేయుట, తమ ఆచరణ మరియు విజ్ఞాన స్థితులను మెరుగు పరచుకొనుట, అల్లాహ్ తాలాతో అనుబంధమును ఏర్పర్చుకొనుట ఈ జల్సాల ముఖ్యోద్దేశము. కావున జల్సాలలో పాల్గొనాలి, ఉపన్యాసాలను శ్రద్ధగా వినాలి, వాటి నుండి ప్రయోజనం పొందాలి. ఆధ్యాత్మిక వాతవరణం నుండి ప్రయోజనం పొందుచూ, దుఆలవైపు ఎంతో శ్రద్ధను కనబర్చాలి. కేవలం తమ ఉనికికే పరిమితం చేయకుండా జమాఅత్ ప్రగతి కొరకు కూడ దుఆలు చేయవలెను.

దుఆల ఆమోదము కొరకు ప్రాథమిక సూత్రమును వివరించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హృదయము నిష్కల్మషము కానిదే దుఆ ఆమోదించబడదని తెల్పుచూ మరల ఇట్లనిరి: "ఆమోదించబడుటకు ఆవేదన నిబంధన " (హృదయాన్ని నిష్కల్మషము చేసుకోవడం మొదటి నిబంధనైనచో, ఆవేదనను కల్గి ఉండుట రెండవ నిబంధన) " అల్లాహ్ తాలా తెల్పినట్లుగా, أَمَّنْ يُجِيبُ الْمُضْطَرَّ إِذَا دَعَاهُ وَيَكْشِفُ السُّوءَ (అన్నహల్: 63).

తహజ్జుద్ నమాజ్‌లో, నవాఫిల్ నమాజ్‌లో ఆవేదన, బాధతాప్త స్థితి ఏర్పడుతుంది. ఆవేద భరితుడి దుఆలను ఆమోదించుతానని అల్లాహ్ తెల్పినాడు. మరల వారిట్లు తెల్పిరి: మానవుడు తన నిద్రను త్యాగం చేసి నమాజ్ కోసం మేల్కోన్నప్పుడే అతనిలో ఆవేదన భరిత స్థితి ఏర్పడుతుంది. మరల ఇట్లనిరి: "కాని నిద్ర లేవడంలోనే అలసత్వం, నిర్లక్ష్యం చూపుతున్నచో అతనిలో ఎలాంటి ఆవేదన, ఆందోళన లేదని అర్థం. ఎందుకనగా నిద్ర బాధలను దూరం చేస్తుంది.

దుఆలు రెండు రకాలు. ఒకటి నామమాత్రముగా చేయునది." (అనగా మానవుడు సాధారణముగా చేయునది) " రెండవది ఆ దుఆను దాని చివరి స్థాయి వరకు చేర్చునది. వాస్తవానికి ఇదే అసలైన దుఆ అనబడుతుంది. " (అనగా మానవుడు దుఆను చివరి స్థానము వరకు తీసుకెళ్ళి, తనలో ఒక బాధాతాప్తమును కల్గించుకోవడం.

తమ కోరికలను, ఆలోచనలను అల్లాహ్ ప్రీతికి అనుగుణముగా మలుచుకున్నప్పుడే దుఆలు ఆమోదింప బడుతాయి. ఈ ఆంతర్యాన్ని తెల్పుచు మరల వారిట్లనిరి: "కోరికలను, నిర్ణయాలన్నింటిని త్యజించి, కేవలం అల్లాహ్ ఆదేశానుసారం నడుచుకొంటూ, అతని ఉద్దేశమును పూర్తిచేస్తూ అతనిలో అంతర్లీనమవడం ద్వారా మీకు, మీ భార్య పిల్లలకు, మీ బంధుమిత్రువులకు, జమాఅత్‌కు శుభ పరిణామంగా మారుదువు. " అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు కూడ మా కొరకు శుభసూచికముగా నిలుచుదువు అని తెల్పిరి. ఇది ఎలా సాధ్యం? కోరికలన్నింటిని త్యజించి దేవుని వైపు మరలినప్పుడే సాధ్యమగును

మసీహ్ మౌవూద్ గురించి ఎక్కడ కూడ అతడు ఖడ్గంను పట్టుకొనునని పేర్కొనబడలేదు. పైగా అతడు యుద్ధం చేయునని కూడ ఎక్కడ వ్రాయబడలేదు. మసీహ్ శ్వాసతో అవిశ్వాసులు మరణించెదరని మాత్రమే వ్రాసి ఉంది. అనగా అతడు కేవలం దుఆ ద్వారనే కార్యములన్ని చక్కబెట్టును. మన సాధించాలనుకున్న ఈ లక్ష్యయాలన్ని కేవలం దుఆలతోనే సాధ్యమగుతాయి. దుఆకు చాలా శక్తి గలదు.

## సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 29 డిసంబర్ 2017 (29 ఫతహ్ 1396 హి.ష) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّينِ ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ۔

صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ ۔

అల్లాహ్ తఆలా కృపానుసారము నేడు వార్షిక సభ ఖాదియాన్ మొదలైనది. అక్కడ మూడు రోజులు సురక్షితముగా సభలు జరుగవలెనని, జమాఅత్ వినమ్రులు ఏ ఉద్దేశముతో ఈ సభలో పాల్గొంటున్నారో ఆ ఉద్దేశమును పొందువారు కావాలని దుఆలు చేయగలరు. అల్లాహ్ తఆలా ఆస్థానములో దుఆలు చేయుట, తమ ఆచరణ మరియు విజ్ఞాన స్థితులను మెరుగు పరచుకొనుట, అల్లాహ్ తాలాతో అనుబంధమును ఏర్పర్చుకొనుట ఈ జల్సాల ముఖ్యోద్దేశము. కావున జల్సాలలో పాల్గొనాలి, ఉపన్యాసాలను శ్రద్ధగా వినాలి, వాటి నుండి ప్రయోజనం పొందాలి. ఆధ్యాత్మిక వాతవరణం నుండి ప్రయోజనం పొందుచూ, దుఆలవైపు ఎంతో శ్రద్ధను కనబర్చాలి. కేవలం తమ ఉనికికే పరిమితం చేయకుండా జమాఅత్ ప్రగతి కొరకు కూడ దుఆలు చేయవలెను. ప్రపంచములోని ఏ కోణములోనైనా జమాఅత్‌నకు నష్టము చేకూర్చుటకు జమాఅత్ వ్యతిరేకులు ప్రణాళిక రచించినా, వాటిని విఫలము చేయుటకు అల్లాహ్ తఆలా ప్రత్యేక సహాయ సహకారములను కోరుచు దుఆలు చేయవలెను. వారి ప్రతి కుట్ర నుండి అల్లాహ్ తఆలా రక్షించుగాక! అదే విధముగా ముస్లిముల సాధారణ స్థితి, అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త పేరున కొన్ని వర్గములు, ప్రభుత్వములు చేపట్టుచున్న కార్యకలాపాలు, చేయుచున్న దౌర్జన్యములు, ఒక ముస్లిం మరో ముస్లిం తల నరకడం, రక్తపాతం సృష్టించే విధానాలను చూస్తున్నందున వారి కొరకు కూడ నేడు దుఆ చేయుట మన కర్తవ్యము. ఎందుకనగా వీరందరు అల్లాహ్ తఆలా, మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పేరున హింసకు పాల్పడుచున్నారు. ఈ హింసల వలన ముస్లిమేతరుల సమాజములో ఇస్లాం, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై విమర్శలు చేస్తున్నారు. వీటి వలన అహ్మదీయులమైన మన హృదయములు గాయపడుచున్నవి. కావున ఇందు కొరకు కూడ మనము దుఆలు చేయవలెను. నేడు ప్రత్యేకముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియ శిష్యుడైన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పట్టణములో ఏకమైన అహ్మదీయులందరు ఏకాంతంలో, సామూహికముగా ఈ ఉద్దేశములను దృష్టియందుంచుకొని ప్రత్యేకమైన దుఆలు చేయాలి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఏ ఉద్దేశము కొరకు పంపబడినారో అందు కొరకు కూడ దుఆలు చేయవలెను. ముస్లిముల మార్గదర్శనము, ముస్లిమేతరులకు ఇస్లాం వాస్తవమును తెలుపుట, ఇస్లాం గొప్పతనాన్ని నిరూపించి వారిని ఇస్లాం నీడ క్రిందికి తీసుకొచ్చుట, ఆం హజ్రత్ సల్లల్లాహు పతాకము నీడన తీసుకొచ్చుట, దైవ ఏకత్వమును స్థాపించుయే ఆ ఉద్దేశము. సాధారణంగా ప్రపంచ స్థితిగతుల కొరకు కూడ దుఆ చేయగలరు. అల్లాహ్ తఆలా అందరికి తెలివి తేటలు ప్రసాదించుగాక! వినాశన గుండము నుండి తప్పించుకొనుటకు అల్లాహ్ తఆలా మానవులందరికి గుణపాఠము కలిగించుగాక! మసీహ్ మౌవూద్‌ను విశ్వసించే వారి దుఆలు నేడు ప్రపంచానికి ఎంతో అవసరము.

జల్సాలో పాల్గొనుటకు ఖాదియాన్‌లో ఏకీకృతులైన అహ్మదీయులందరికి, మరియు ప్రపంచములో గల ఇతర జమాఅత్ సభ్యులకు తెల్పునదేమనగా మానవాళికి, ప్రత్యేకించి ముస్లిం సమాజంకు వివేకాన్ని ప్రసాధించమని దుఆలు చేయాలి. అల్లాహ్ తఆలా పంపిన అవతారున్ని విశ్వసించనిదే వారి మనుగడ, వారి మోక్షము సాధ్యము కాదనే వాస్తవాన్ని వారు గుర్తించుదురు గాక! క్రొత్త సంవత్సరములో వీరు ప్రవేశించినప్పుడు ఈ విషయమును అర్థము చేసుకొని ప్రవేశింతురు గాక! వారికి గుణపాఠము కలుగునట్లు అల్లాహ్ చేయుగాక!

మొత్తానికి దుఆల అంశంపై హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనేక సమావేశాలలో, సందర్భాలలో , తమ రచనలలో దుఆ అనగా ఏమిటి?, అందుకు ఎలాంటి స్థితిని ఎంచుకోవాలి?. దుఆలు ఏ విధముగా ఆమోదించబడుతాయి? అనే ఎన్నో వాస్తవాలను వివరించడం జరిగింది. అన్ని సమస్యలకు దుఆయే పరిష్కారం. అందుకే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ అంశంలో అనేక విషయాలను ఎంతో విపులంగా పేర్కొనడం జరిగింది. అంతేగాకా దుఆల వైపు ప్రత్యేక శ్రద్దను కనబర్చమని కూడ సూచించడం జరిగింది. ఈ అంశము గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కొన్ని పంక్తులను ప్రవేశపెట్టుతాను:

దుఆల ఆమోదము కొరకు ఒక ప్రాథమిక సూత్రమును వివరించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి: " హృదయము నిష్కల్మషము కానిదే దుఆ ఆమోదించబడదు. ఏదేని ఒక ప్రాపంచిక విషయములో ఒక వ్యక్తి గురించి నీ హృదయములో కపటమున్నచో నీ దుఆ ఆమోదించబడదు." మరల ఇట్లనిరి: " ప్రాపంచిక విషయముల కోసం ఎవరితోను ఎప్పుడైనను కపటమును కల్గి ఉండకూడదు. ప్రపంచము, దాని సామాగ్రి ఏ స్థాయి చిందినది?, వాటి కోసం నీవు ఒకరితో శత్రుత్వమును ఏర్పచుకొందువా?."

(మల్ఫూజాత్ సంపుటి 9, పుట 217-218. ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

వ్యక్తిగత కక్షలు, కపటములు, శత్రుత్వమును మరచిపోయి, రోధించుచు అల్లాహ్ తఆలా ఆస్థానములో తమ పాపముల క్షమాపణ కోరవలెను, భవిష్యత్తులో తమ హృదయమును పవిత్రముగా ఉంచుకొనుటకు అల్లాహ్ తఆలాతో సహాయము కోరుటకు దుఆల ఆమోదము కొరకు చాలా ముఖ్యము. నేడు అహ్మదియ్య జమాఅత్ వ్యతిరేకులు తమ వ్యతిరేక కార్యకలాపాల్లో చాలా దూకుడుగా ఉన్నారు. కనుక మనము ఏకమై దుఆలతో అల్లాహ్ తఆలా ఆస్థానములో హాజరు కావలెను. మానవుడు వ్యాకులత చెందుచు, బాధపడుచు అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లినప్పుడు, అతనితో యాచించినప్పుడు అల్లాహ్ తఆలా కూడ అతని సహకారమునకు వచ్చును. కనుక ఈ వాస్తవమును సదా గుర్తుంచుకోవలెను, ఎన్నడు ఈ విషయమును విస్మరించకూడదు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి: " కొందరు ఒక చెవి ద్వారా వింటారు, మరొక చెవి ద్వారా వదిలి వేస్తారు. ఆ విషయాలను వారి హృదయాలలో పదిల పర్చుకోరు, ఎన్ని ఉపదేశములు చేసినను వారిపై ఎలాంటి ప్రభావం చూపదు." మరల ఇట్లనిరి: " అల్లాహ్ తఆలా ఎంతో స్వయంభువుడని గుర్తుంచుకొనుము. పదే పదే, అధిక శ్రద్ధతో దుఆ చేయనంత వరకు అతడు పట్టించుకోడు. ఒకరి భార్య లేదా కుమారుడు అస్వస్థతకు గురైనచో లేదా క్లిష్టమైన ఆపద ఎదురైనప్పుడు ఈ విషయముల వలన అతడెంత కలవరపడునో ఒక్కసారి ఆలోచించుము. కావున దుఆలు కూడ స్వచ్ఛతతో, ఆవేద భరితమైన స్థితితో చేయనంత వరకు అవి అప్రభావితమైనవి, నిష్ఫలమైనవే అగును. "

దుఆల ఆమోదము కొరకు ప్రాథమిక సూత్రమును వివరించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం హృదయము నిష్కల్మషము కానిదే దుఆ ఆమోదించబడదని తెల్పుచూ మరల ఇట్లనిరి: "ఆమోదించబడుటకు ఆవేదన నిబంధన " (హృదయాన్ని నిష్కల్మషము చేసుకోవడం మొదటి నిబంధనైనచో, ఆవేదనను కల్గి ఉండుట రెండవ నిబంధన) " అల్లాహ్ తాలా తెల్పినట్లుగా, أَمَّنْ يُّجِيْبُ الْمُضْطَرَّ إِذَا دَعَاهُ وَيَكْشِفُ السُّوْٓءَ (అన్నహల్: 63).

(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 137, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

అనగా ఆవేదనతో అతనికి దుఆ చేసినప్పుడు అతడి దుఆను స్వీకరించువాడు ఎవరు?, అతనిని బాధలను దూరం చేయువాడు ఎవరు?.

కావున దుఆలు ఆమోదింపబడుటకు ఆవేదన ముఖ్యం. ఆపై కష్ట సమయాలలో కేవలం అల్లాహ్ తాలా ఒక్కడే సహాయానికి ముందుకు వచ్చుననే నమ్మకంను కూడ కల్గి ఉండాలి. అతడే దుఆలను ఆలకించును, అతడే తమ దాసులకు సహాయము చేయును.ఖాదియాన్‌లో యున్న వారిని ఉద్దేశించి నేను తెల్పునదేమనగా, ఈ రోజులలోని ప్రత్యేక ఆధ్యాత్మిక వాతావరణములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నగరములో మీరు ఉంటున్నారు, అక్కడ కొన్ని రోజులు గడుపుచున్నారు. అదే విధముగా ఇతర ప్రాంతాల నుండి అక్కడికి చేరుకున్న వారు కూడ తమ ఫర్జ్ నమాజులలోనే గాకుండా, తమ నావాఫిల్ నమాజులలో కూడ దుఃఖకర స్థితిని ఏర్పరచుకొనుటకు ప్రయత్నించగలరు. సాధారణంగా జమాఅత్ సభ్యులందరు ఈ విషయము వైపు దృష్టి సారించవలెను. అనవసరపు సంభాషణలకు బదులుగా, అధిక సమయమును దుఆలు, దైవ స్మరణలో గడపవలెను. వ్యాకులత చెందుచు అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లగలరు. ఫలితముగా ఎక్కడెక్కడ అహ్మదీయుల కొరకు బాధాకర పరిస్థితులున్నవో అక్కడక్కడ అల్లాహ్ తఆలా పరిస్థితులను మెరుగుపరచు గాక!, మరియు శత్రువులకు అపజయం కల్గించుగాకా! (ఆమీన్).

బాధాతప్త స్థితిని మరియు దుఆ యొక్క వాస్తవికతను గూర్చి తెల్పుచూ వారు (అ) ఒక చోట ఇట్లనిరి: " కేవలం నోటితో వల్లించడమే దుఆ అని భావించకుము. నిజానికి దుఆ ఒక మరణం వంటిది, దాని తరువాతయే అసలైన జీవితం లభించును. పంజాబిలో ఒక పంక్తి గలదు.

" جو منگے سو مر رہے۔ مرے سو منگن جا

(అనగా యాచించేవారి పరిస్థితి మరణించిన వారి వలే ఉండును. వారికి ఏమి ఉండదు. తమ ఉనికిని, తమ అస్థిత్వంను పూర్తిగా నశింప జేసుకుందురు. తమ వ్యక్తిత్వంను వదిలేసి యాచించెదరు. ఇలాంటి స్థితిని ఏర్పర్చుకొని అల్లాహ్ తాలా సన్నిదిలో మోకరిల్లుచూ దుఆలు చేసినప్పుడే అట్టి దుఆలు అమోదించబడును.) మరల వారిట్లనిరి: " దుఆలో ఒక అయిస్కాంతపు గుణం ఉండును. అది అనుగ్రహమును, ఔదార్యమును ఆకర్శించును."

(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 62, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్).

దుఆల ప్రాముఖ్యత, దుఆ మరియు నవాఫిల్ నమాజ్‌లవైపు, దైవానుగ్రహమును పొందుటవైపు మన దృష్టిని మరల్చుతూ మరల వారిట్లు తెల్పిరి: " దేవుని సన్నిదిలో భయభక్తులను కల్గిఉండి, అతని ఆదేశాలు, హద్దులను గౌరవ దృష్టితో చూస్తూ, అతని వైభవాన్ని గుర్తించి తనను తాను సంస్కరించుకొను వ్యక్తి తప్పకుండా దైవానుగ్రహమును పొందును." (ఆదేశాలను, హద్దులను గౌరవప్రదమైన దృష్టితో చూడడం తప్పనిసరి. పవిత్ర ఖురఆన్‌లో అల్లాహ్ తాలా తెల్పిన ఆదేశాలు, వాటిని గూర్చి ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సూచించిన ప్రవచనములు మొ॥నవి వాటినన్నింటిని గౌరవప్రదమైన దృష్టితో చూడాలి, వాటిలో ఏ ఆదేశాన్ని తక్కువచేసి చూడకూడదు. అంతేగాకా అల్లాహ్ తాలా ఆదేశాలకు విరుద్ధముగా నడుచుకున్నచో శిక్షించబడుదుననే భయాన్ని దృష్టియందుంచుకొని తనను తాను సంస్కరించుకోవాలి.) " అందుకే మన జమాఅత్ సభ్యులు తహజ్జుద్ నమాజ్‌ను క్రమం తప్పకుండా సల్పుటకు ప్రయత్నించాలి. ఎక్కువగా కాకపోయిన కేవలం రెండు రకాతులైనను సల్పవలెను. ఎందుకనగా వారికి దుఆ చేయు అవకాశం లభించును." మరల ఇట్లనిరి: " ఆ సమయంలో దుఆ చేయుచున్నప్పుడు ఒక ప్రత్యేక ప్రభావం కల్గుతుంది." (అనగా తహజ్జుద్ నమాజ్ సమయంలో దుఆ చేసినప్పుడు) " ఎందుకనగా అప్పుడు సరైన బాధతో, ఆవేదనతో దుఆ వెలువడును. ఒక ప్రత్యేకమైన తాపము, బాధ హృదయంలో కలుగనంత వరకు ఒక వ్యక్తి నిద్ర నుండి ఎలా మేల్కొనగలడు?.

అందుకే ఆ సమయంలో మేల్కొనడమే వారి హృదయంలో ఏదో తెలియని ఆవేదన గలదని దాని సూచిస్తుంది. దాని వలన దుఆలో పూర్తి ఏకాగ్రత, బాధాతాప్త పరిస్థితి ఏర్పడుతుంది. ఈ స్థితియే దుఆలు ఆమోదింపబడుటకు కారణమగుతుంది. ”

తహజ్జుద్ నమాజ్‌లో, నవాఫిల్ నమాజ్‌లో ఆవేదన, బాధతాప్త స్థితి ఏర్పడుతుంది. ఆవేద భరితుడి దుఆలను ఆమోదించుతానని అల్లాహ్ తెల్పినాడు. మరల వారిట్లు తెల్పిరి: మానవుడు తన నిద్రను త్యాగం చేసి నమాజ్ కోసం మేల్కోన్నప్పుడే అతనిలో ఆవేదన భరిత స్థితి ఏర్పడుతుంది. మరల ఇట్లనిరి: “కాని నిద్ర లేవడంలోనే అలసత్వం, నిర్లక్ష్యం చూపుతున్నచో అతనిలో ఎలాంటి ఆవేదన, ఆందోళన లేదని అర్థం. ఎందుకనగా నిద్ర బాధలను దూరం చేస్తుంది.” మరల ఇట్లనిరి: “మన జమాఅత్ సభ్యులు అనుసరించవలసిన మరొక ముఖ్యమైన విషయం ఏమిటనగా, అనవసరపు విషయాలను చర్చించ కుండా తమ నాలుకలను పవిత్రముగా కాపాడుకోవలెను. ” ( అనవసరపు విషయాలను చర్చించకుము. ఎవరి మనోభావాలకు భంగం కల్గించకు. తప్పుగా మాట్లాడకుము. జల్సా సమయంలో ఈ విషయాలను తప్పకుండా పాటించవలెను, అధిక సమయమును దైవ స్మరణకే కేటాయించవలెను. ) మరల ఇట్లనిరి: “ వ్యక్తిత్వానికి నాలుక ద్వారం వంటిది. నాలుకను పరిశుద్ధముగా ఉంచుకోవడం వలన దైవం ఆ ద్వారం నుండి ప్రవేశించును.” ( అనగా గృహానికి కడప ఎలా ముఖ ద్వారమనబడునో, మనిషి వ్యక్తిత్వానికి నాలుకు అలాంది. ) “ దేవుడు ద్వారంలోకి ప్రవేశించిన తరువాత గృహంలో ప్రవేశించడం ఆశర్చకరమైనదేమి కాదు.” మరల ఇట్లనిరి: “దైవ హక్కులను, అతని దాసుల హక్కులను చెల్లించు విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యము వహించకుము.’’ (అల్లాహ్ హక్కులను చెల్లించుటలో నిర్లక్ష్యము వహించకూడదు, అతని దాసుల హక్కులను చెల్లించుటలో నిర్లక్ష్యము వహించకూడదు. ఈ రెండు విషయాలను ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి.) మరల ఇట్లనిరి: “ఈ రెండు విషయాలను దృష్టి యందుంచుకొని దుఆచేయు భాగ్యము పొందిన వ్యక్తి దుఆ చేసినచో అల్లాహ్ తాలా అతనిపై తన అనుగ్రహమును చూపించునని, అతడు కాపాడబడునని నిశ్చయముగా తెల్పుచున్నాను. పరిశుభ్రత వంటి బాహ్యా సాంప్రదాయమును అనుసరించుటలో తప్పులేదు, ఎందుకనగా “برتوکل زانوئے اشتر بہ بند. ”

(అనగా నమ్మకాన్ని కల్గి ఉండటానికి ముందు ఒంటెను బంధించాలి.) మరల వారిట్లు తెల్పిరి: “ إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ పై ఆచరించవలెనని దీని ద్వారా తెలుసుంది. కాని గురుంచు కోవలసిన సత్యమేమనగా పవిత్ర ఖుర్‌ఆన్‌లో పేర్కొన్న “قَدْ أَفْلَحَ مَنْ زَكَّاهَا...... యే అసలైన పరిశుద్ధత.” ప్రతి వ్యక్తి తన స్థితిగతులను చక్కదిద్దుకోవలసిన బాధ్యతను గుర్తుంచుకోవాలి. మరల ఇట్లనిరి: “దుఆ, ప్రాయశ్చిత్తం, పాశ్చాత్తాపపు క్రమమును వీడని వారు, తెలసి తప్పుచేయని వారు మాత్రమే అల్లాహ్ అనుగ్రహములకు అర్హులు కాగలరని నమ్మవచ్చును.”

మరల వారిట్లనిరి: “పాపపు చర్య ఒక విషము వంటిది. అది మానవున్ని నాశనం చేస్తుంది. దేవుని కోపాన్ని ఉద్రేక పరుస్తుంది. దేవుని పట్ల గల అభిమానం, భయములే పాపముల నుండి రక్షించును.” (దేవుని పట్ల భయ, భక్తులు ఉండాలి, అంతేగాకా దేవుడు అనుక్షణం నన్ను చూస్తున్నాడనే ఆలోచన మదిలో కదలాడాలి. అప్పుడే పాపపు చర్యల నుండి మానవుడు దూరంగా ఉ ండగలడు.) మరల వారిట్లు తెల్పిరి: “ దుఆల క్రమమును వీడకుము, ప్రాయశ్చిత్తము, పాశ్చాత్తాపము చేసుకొనుము. దేవుని ఆస్థానంలో హృదయం కరిగినప్పుడు, మరియు దేవుడు తప్ప మరెవ్వరు ఆదుకోలేరని గ్రహించినప్పుడే ఆ దుఆ ప్రయోజనం చేకూర్చును. అల్లాహ్ తాలావైపు పరుగెత్తువాడు, అతని ఆశ్రయమునే శాంతి నిలయముగా భావించువాడే కాపాడబడును.”

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 245–247ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

స్వచ్ఛమైన దుఆను గూర్చి తెల్పుచు మరల వారు (అ) ఇట్లనిరి: “దుఆలు రెండు రకాలు. ఒకటి నామమాత్రముగా చేయునది.” (అనగా మానవుడు సాధారణముగా చేయునది) “ రెండవది ఆ దుఆను దాని చివరి స్థాయి వరకు చేర్చునది. వాస్తవానికి ఇదే అసలైన దుఆ అనబడుతుంది. ” (అనగా మానవుడు దుఆను చివరి స్థానము వరకు తీసుకెళ్ళి, తనలో ఒక బాధాతాప్తమును కల్గించుకోవడం. మరల వారిట్లనిరి: “కష్టాలు ఎదురవ్వకుండా ఉండాలంటే మానవుడు దుఆలు చేయాలి.”( అంతేగాని కష్టాలు వచ్చినప్పుడే దుఆలు చేయాలని చూడకూడదు. కష్టాలు రాకున్నను దుఆలు చేస్తూనే ఉ ండాలి. ) “ ఎందుకనగా దేవుని ఉద్దేశము ఎలా ఉన్నదో అతని ఏమి తెలుసు. మరుసటి రోజు ఏమి జరుగబోవుచున్నదో అతని ఏమి తెలుసు. అందుకే ముందు నుండి దుఆలు చేయవలెను. ఫలితముగా రక్షించబడుదురు.” మరల వారిట్లనిరి: “ కొన్ని సార్లు కష్టాలు, మానవుడు దుఆ చేసుకొనుటకు కూడ అవకాశాన్ని ఇవ్వకుండా ఎదురవుతాయి. అందుకోసమే ముందుగా దుఆలు చేసుకున్నచో కష్టకాలములో అవి ఉపయోగపడును. ”

(మల్ఫూజాత్ సంపుటి 10. పుట 122–123. ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్).

పవిత్ర ఖుర్‌ఆన్ దుఆతోనే ప్రారంభమై, దుఆతోనే ముగిసింది అనే విషయాన్ని తెల్పుచూ మరల వారిట్లనిరి: ‘‘గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, పవిత్ర ఖుర్‌ఆన్‌ను అల్లాహ్ తాలా దుఆతోనే ప్రారంభించి, దుఆతోనే ముగించడం జరిగింది.” (అనగా ఎసూరయే ఫాతిహ్ కూడ దుఆయే, సూరయే అన్నస్ కూడ దుఆయే.) “ దీని అర్థం ఏమిటనగా మానవుడు దేవుని సహాయ సహకారములు లేకుండా పరిశుద్ధుడు కాలేన్నంత బలహీనుడు. దేవుని నుండి సహాయ సహకారములు అందనంత వరకు అతడు పవిత్రతలో పురోగతి సాధించలేడు.” మరల ఇట్లనిరి “ ఒక హదీస్‌లో ఇలా గలదు. అందరు మృతులే, కాని దేవుడు జీవం ఇచ్చిన వారు తప్ప. అందరు మార్గభ్రష్టులే, కాని అల్లాహ్ తాలా మార్గదర్శనం చేసిన వారు తప్ప. అందరు గ్రుడ్డివారే, కాని అల్లాహ్ తాలా చూపు ఇచ్చిన వారు తప్ప. ” మరల ఇట్లనిరి. “ దేవుని అనుగ్రహము లభించనంత వరకు ప్రాపంచిక ప్రేమ మానవుని మెడకు హారము వలె చుట్టుకొనును అనునది అక్షర సత్యం. దేవుని దయ ఉ న్న వారు మాత్రమే ఆ భారం నుండి విముక్తి పొందెదరు. దేవుని దయానుగ్రహములు కూడ దుఆతోనే ప్రారంభమగునని గుర్తుంచుకోవలెను.”

(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 62. ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

ఇందుకోసము కూడ దుఆ చేయాలి.

మరల విశ్వాసుల విశిష్టతలను గూర్చి తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి: “ పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విషయమును గూర్చి قَدْ أَفْلَحَ الْمُؤْمِنُونَ الَّذِينَ هُمْ فِي صَلَاتِهِمْ خَاشِعُونَ (المؤمنون:2-3) ఎంతో స్పష్టముగా గలదు. అనగా దుఆ చేస్తూ, చేస్తూ మానవుని హృదయం కరిగిపోయినప్పుడు, కేవలంలో అతనిలోనే లీనమయ్యి పోయాడనే విధముగా అతని ఆస్థానంలో స్వచ్ఛతతో, సహృదయంతో మోకరిల్లినచో, అన్ని రకాల ఆలోచనలను వీడి కేవలం అతని అనుగ్రహం, సహాయమును ఆశించినచో, ఒక రకమైన ఆర్తనాధం, స్థిరాభావం కల్గినప్పుడు సాఫల్యపు ద్వారము

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
Love for All Hatred for None
9949356387
9949146660
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN® TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

తెరచుకొనును. ”( ఇక్కడ కూడ బాధాతాప్త స్థితి, ఆర్తనాధం కలుగువలెను. మానవుడు రోదించాలి, మనస్సులో మృదుతత్వం ఏర్పడాలి. )మరల ఇట్లనిరి: “ అప్పుడే సాఫల్యపు ద్వారము తెరచుకొనును.” ( ఇట్లనెను. ఖద్ అఫ్ల హాల్ మోమినూన్, అనగా తమ నమాజ్‌లో భక్తితో కూడిన భయాన్ని ప్రదర్శించు విశ్వాసి, ఎంతో వినమ్రతతో, విధేయతతో సాష్టంగము చేయును, వారినే నిశ్చలత్వం ఆవహించును.వారే సాఫల్యము పొందెదరు.) మరల ఇట్లనిరి: “ అప్పుడే సాఫల్యపు ద్వారము తెరచుకోబడును. తద్వారా ప్రాపంచిక వ్యామోహం తగ్గిపోతుంది. ఎందుకనగా రెండు ప్రేమలు ఒకే చోట ఏకం కాలేవు. ఒకరు ఇలా వ్రాసిరి:

ہم خداخواہی وہم دنیائے دُوں ایں خیال است ومحال است وجنوں“

(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 63. ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

అనగా ఒకవైపు దేవున్ని కోరుతూ, మరోవైపు ఈ తుచ్ఛ ప్రపంచమును ఆశించుదువా?. కేవలం ఇదొక ఆలోచన. ఇది సాధ్యము కానిది. వెర్రితనం అనబడును. ఇలా ఒకే సారి రెండు సాధ్యము కావు. దేవున్ని కోరుకున్నచో ప్రపంచము లభిస్తుంది. కాని ప్రపంచాన్ని కోరుకున్నచో దేవుడు లభించడు.

తమ కోరికలను, ఆలోచనలను అల్లాహ్ ప్రీతికి అనుగుణముగా మలుచుకున్నప్పుడే దుఆలు ఆమోదింప బడుతాయి. ఈ ఆంతర్యాన్ని తెల్పుచు మరల వారిట్లనిరి: “కోరికలను, నిర్ణయాలన్నింటిని త్యజించి, కేవలం అల్లాహ్ ఆదేశానుసారం నడుచుకొంటూ, అతని ఉద్దేశమును పూర్తిచేస్తూ అతనిలో అంతర్లీణమవడం ద్వారా మీకు, మీ భార్య పిల్లలకు, మీ బంధుమిత్రువులకు, జమాఅత్‌కు శుభ పరిణామంగా మారుదువు. ” అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు కూడ మా కొరకు శుభసూచికముగా నిలుచుదువు అని తెల్పిరి. ఇది ఎలా సాధ్యం? కోరికలన్నింటిని త్యజించి దేవుని వైపు మరలినప్పుడే సాధ్యమగును. మరల వారిట్లనిరి: “ వ్యతిరేకులకు అవకాశం కల్పించినవాడవు కాకూడదు.అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు.

**మిన్‌హుం జాలిమున్ లి నఫ్సిహి వ మిన్ ముఖ్తసిదున్ వ మిన్‌హుం సాబికున్ బిల్ ఖైరాత్** (ఫాతిర్ 33).” (అనగా కొందరు తమపై స్వయముగా దౌర్జన్యం చేసుకొందురు. మరి కొందరు మధ్యమికాన్ని అనుసరిస్తుంటారు. మరి కొందరు సత్కార్యములలో ముందుంటారు. )

హుజూర్ ఇట్లనిరి: “ మొదటి రెండు స్థాయిలు అధమ స్థాయిలు. సత్కార్యములో ముందుండుటకు ప్రయత్నించాలి. ” (అనగా సత్కార్యములు చేయువారు కావలెను) “ ఒక స్థాయి వద్ద నిలిచి ఉండడం ఉత్తమము కాదు. చలనం లేని నీరు చివరికి దుర్వాసన వచ్చును. మట్టిని అంటిపెట్టుకొని ఉండడం వలన దుర్వాసన వచ్చును. రుచిని కూడ కోల్పోవును. కాని ప్రవహించు నీరు ఎల్లప్పుడు శుభ్రముగా, రుచికరముగా ఉండును. ఆ ప్రవాహం క్రింద మట్టి ఉన్నను, ఆ మట్టి నీటిపై ఎలాంటి ప్రభావాన్ని చూపదు. మానవునిది కూడ ఇదే పరిస్థితి. ఒకే చోట నిలబడి ఉండడం భయంకరమైన స్థితి. ఎల్లప్పుడు ముందుకు అడుగులు వేయవలెను. సత్కార్యములు చేయవలెను. అలా కానిచో అల్లాహ్‌తాలా మానవునికి సహాయం అందించడు. ఫలితముగా మానవుడు కాంతిహీనుడగును. ఈ స్థాయి చివరికి మానవున్ని మార్గభ్రష్టున్ని చేయును. ఈ విధముగా మానవుని హృదయం చివరికి అంధాకారంతో నిండిపోవును.”

మరల దుఆలు ఆమోదం పొందడం కొరకు ప్రతి రోజు పుణ్యకార్యములలో ప్రగతి సాధించడం కూడ అనివార్యం. ఈ విషయాన్ని ఇంతకు ముందు తెల్పడం జరిగింది. వారు (అ) ఒకే చోట నిలువకూడదని తెల్పిరి. ప్రవహించు నది వలె ప్రతిరోజు మానవుడు ఈ పుణ్యకార్యములలో ముందుకు సాగిపోవాలి. ఈ విషయాన్ని విశదీకరిస్తూ మరల వారిట్లనిరి: “ దేవుని సహాయ సహకారములు ఎల్లప్పుడు పుణ్యకార్యములలో ముందుకు సాగేవారికే అందుతాయి. ఒకచోట స్థిరముగా ఉండని వారే విజయోత్సులు అవుతారు. కొందరిలో ఎంతో ఆశక్తి, శ్రద్ధ, పట్టుదల కనిపిస్తుంటాయి కాని వారు కొంత దూరం వెళ్ళాక నిలకడగా ఉంటారు. చివరికి వారు సఫలీకృతులు కాలేరు.” మరల వారిట్లనిరి: “ అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ దుఆ నేర్పించెను. “అస్లిహ్ లి ఫి జుర్రియ్యతి” (అల్ అహ్‌ఖాఫ్ :16) అనగా నా భార్య పిల్లలను కూడ సంస్కరించుము. తమ పరిస్థితులను మేరుగు పర్చుకొనుటకు, తమ భార్య పిల్లలను సంస్కరించుకొనుటకు అధికముగా దుఆల చేయవలెను. ఎందుకనగా అధిక శాతం భార్య, పిల్లల ద్వారనే సమస్యలు ఎదురవుతాయి.” ( పిల్లల వలన మరియు భార్య వలన) మరల ఇట్లనిరి “ ఆదమ్ (అ) పై మొదటి ఆజమాయిషి భార్యవలనే ఎదురైనది. అదే విధముగా హజ్రత్ మూసా (అ) కు పోటిగా బల్‌అమ్ బఊర్ విశ్వాసం నాశనం చేయుటకు గల కారణాలను తౌరాత్‌లో చూసినచో మనకు తెలియు వాస్తవమేమనగా, బల్‌అమ్ బఊర్ భార్యకు ఆ రాజు అనేక నగలు, ఆభరణాలు ఇవ్వజూపెను. అందుకే అతడి భార్య అత్యాశతో హజ్రత్ మూసా (అ)ను దూషించుటకు తన భర్త అయిన బల్‌అమ్ బఊర్‌ను రెచ్చగొట్టడం జరిగింది.” మరల ఇట్లనిరి: “ మొత్తానికి వారి వలన కూడ అనెక సమస్యలు ఎదరువుతాయి.” (అనగా భార్య , పిల్లలు) మరల ఇట్లనిరి: “అందుకే వారి సంస్కరణ వైపు కూడ పూర్తి శ్రద్ధను కనబర్చాలి. వారి కోసం కూడ దుఆలు చేయాలి.”

(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 138-139, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

అందుకే దుఆలు చేయు విషయంలో, పుణ్యకార్యములను ఆచరించు విషయములో ఒక విశ్వాసి తన వరకే పరిమితము చేసుకోకూడదు. తరువాత తరాలవారు కూడ ఈ పుణ్యకార్యములు ఆచరింప జేయుటకు ప్రయత్నించవలెను. వారిలో శ్రద్ద కల్పించవలెను. వారి కోసం దుఆలు కూడ చేయవలెను. ఫలితముగా వారిలో కూడ పుణ్యకార్యములో ముందుకు సాగిపోయే తత్వం ఉద్భవించును.

మరొక చోట వారిట్లు తెల్పిరి: “ దైవజనులలో ఒకరుగా పేరుగాంచిన ఒక ఆధ్యాత్మికుడు ఒక నావలో ప్రయాణం చేస్తున్నారు. సముద్రంలో


Fazal Homeo Clinic

Dr.K.Mahboob Saheb Cell: 9849243948

M.Sc.D.H.Sc,L.L.B.

CONSULTANT HOMEOPATH

Cpecialist in the Treatment of Chronic Diseases,

Kidney Stones, Fits, Mental Diseases.

20-2-624/K, Maruthi Nagar, Korlagunta, TIRUPATI



## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆ(హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

“అల్లాహ్ ప్రమాణము”

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com

Mobile:98663 58609,75693 58609

Postal Address: Muhammad Javed Ahmad

H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital

BARKATPURA, KACHIGUDA, 500 027

ఒక్కసారిగా తూపాన్ ప్రారంభమైనది. నావా మునిగిపోయే స్థితికి చేరుకుంది. కాని వారి దుఆల వలన కాపాడబడింది. " (అనగా ఆ ఆధ్యాత్మికుని వలన) " దుఆ చేయు సమయంలో "నీ కోసమే వీరందరిని కాపాడినాను " అనే సువార్త కూడ వారికి అందింది. " మరల ఇట్లనిరి: " కాని ఈ విషయాలు కేవలం మాటలతో కోటలు కట్టడం వలన సాధ్యము కాదు. " ఇందుకోసం చాలా కష్టపడాలి. మరల వారిట్లనిరి: " నేను మీకు చేయు ఉపదేశమేమనగా మిమ్ములను మీరు ఉత్తమముగా, ఆదర్శవంతులుగా తీర్చిదిద్దుకొనుటకు ప్రయత్నించుము. దైవదూతల గుణం "-يَفْعَلُونَ مَا يُؤْمَرُونَ-" అలవర్చుకోనంత వరకు అతడు పావనుడైనాడని ఎలా చెప్పగలము." (మల్ఫూజాత్ సంపుటి 10, పుట 138, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

అనగా వారికి ఆదేశించిన దానినే, వారు ఆచరించెదరు. అనగా మీరు మీ ఆచరణలను మీకు ఇచ్చిన ఆదేశాలకు అనుగుణముగా మార్చుకోగలరు.

మరల వారు దుఆ ప్రాముఖ్యతను తెల్పుచూ ఇట్లనిరి: " అదృష్టవంతుడైన ఖైది ఎవరనగా, దుఆలు చేస్తూ, అలసిపోని వారు, ఎందుకనగా ఒక రోజు తప్పకుండా విముక్తి పొందుతాడు. అదృష్టవంతులైన అంధులు ఎవరనగా దుఆలలో అలసత్వం వహించని వారు, ఎందుకనగా ఒక రోజు తప్పకుండా చూపును పొందెదరు. సమాధులలో ఉంటూ దుఆల ద్వారా దేవుని సహాయమును ఆశించువారు అదృష్టవంతులు, ఎందుకనగా ఒక రోజు తప్పకుండా బయటకు వచ్చెదరు. "

మరల వారు మనలో ఆసక్తి పెంచుతూ ఇట్లనిరి: " నీవు అదృష్టవంతుడవు, ఎందుకనగా దుఆలు చేస్తూ నిరాశ చెందవు." (ఎప్పుడు అలసిపోరు, ఎప్పుడు నిర్లక్ష్యం చూపరు) "దుఆ కోసం మీ మనస్సు కరుగుతుంది. మీ కన్నులు కన్నీరు కార్చును. మీ హృదయాలలో అగ్ని రగుల్చుతుంది. మీకు ఏకాంతపు ఆనందాన్ని అందించుటకు చీకటి గదుల వైపు, అడవులవైపు తీసుకెళ్ళుతుంది. మిమ్ములను ఉత్సాహపరుస్తుంది, పిచ్చివారిలా వ్యవహరింప జేస్తుంది, స్వయముగా వేగాన్ని పెంచుతుంది. ఎందుకనగా చివరికి మీరు అనుగ్రహింప బడుదురు. " ( ఈ స్థితులన్ని ఒకే రకముగా ఉండకూడదు, అప్పుడే ఇన్షా అల్లాహ్ అల్లాహ్ తాలా అనుగ్రహించును.) " ఏ దైవం వైపు నేను మిమ్ము ఆహ్వానించుచున్నానో ఆ దైవం చాలా కరుణామయుడు, దయా మయుడు, అభిమానం గలవాడు, సత్యవంతుడు, విధేయుడు, వినమ్రులను కనికరించువాడు. ప్రాపంచిక అలికిడి, వినికిడి నుండి దూరముండుము, మనస్పర్థ తగాదాలను మతమునకు అంటగట్టకుము. దేవుని కొరకు ఓటమిని అంగీకరించుము. అపజయాన్ని స్వీకరించుము. తద్వారా ఘన విజయాలకు అర్హులగుదురు. దుఆలు చేయువారికి అల్లాహ్ తాలా అద్భుతమును చూపును. యాచించు వారికి ఒక మహత్తర అనుగ్రహమును అందించును. దుఆ దేవుని నుండి వస్తుంది, దేవుని వైపే తిరిగి వెళ్ళుతుంది. నీవు నీ ప్రాణానికి సామీప్యుడైనంతగా దుఆ వలన దేవుడు నీకు అంత సామీప్యుడగును. దుఆ యొక్క మొదటి అనుగ్రహం మానవునిలో పవిత్ర మార్పు చోటు చేసుకోవడం. ఆ మార్పు వలన దేవుడు తన లక్షణాలను కూడ మార్చుకొనును. వాస్తవానికి అతని లక్షణాలు మార్పుచెందవు, కాని మార్పు చెందిన వ్యక్తి కొరకు అవి ఒక నూతనత్వంను బహిర్గతం చేయును. " దేవుని లక్షణాలలో ఎలాంటి మార్పులు ఉండవు, కాని వాటి బహిర్గతం మానవుని మార్పును బట్టి ఉంటుంది. అలా చూపరులకు మారినట్లు కనిపించును.) " ఈ విషయాన్ని ప్రపంచము గుర్తించదు."

మరల ఇట్లనిరి: " అలా దేవుడు నూతనంగా దర్శనమిచ్చును. వాస్తవానికి దేవుడు మరొకడు లేడు, కాని ఒక నూతనత్వంతో, నూతన రూపంలో దర్శనమిచ్చును. అప్పుడు ఆ ప్రత్యేక దర్శనం మార్పు చెందిన వ్యక్తి కోసం ఇతరులకు చేకూర్చని ప్రయోజనంను చేకూర్చును. ఇదే అసలైన అద్భుతం."

(లెక్చర్ సయాల్కోట్, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 222-223)

జమాఅత్ సభ్యులను నమాజ్, దుఆ, పుణ్యకార్యములను కొనసాగించాలని శ్రద్ధ చూపుతు, తమ ఉత్తమ నడవడికను ఉదాహరణగా చూపాలని బోధిస్తూ మరల వారిట్లనిరి: "మన జమాఅత్ సభ్యులు తమ ఉత్తమ నడవడికను ఉదాహరణగా నెలకొల్పాలి, ఒకవేళ ఎవరి జీవితమైన బైఅత్ చేసిన తరువాత కూడ గతంలో వలే అపవిత్రముగా ఉన్నచో, మన జమాఅత్‌లో చేరిన తరువాత కూడ వారు తమ చెడు నడవడికను చూపినచో, ఆచరణాత్మకముగా, అభిమతముగా బలహీనతలను చూపినచో అతడు దౌర్జన్యుడగును. ఎందుకనగా అతడు జమాఅత్ అంతటికి చెడ్డపేరు తలపెట్టున వాడగును. మాపై ఆరోపణలు చేయు అవకాశం కల్పించిన వాడగును. చెడు నడవడిక ద్వారా ఇతరులకు ద్వేషము కల్గును. మంచి నడవడిక ద్వారా ఇతరులు ప్రభావితులగుదురు. " మరల వారిట్లనిరి: "మానవుని ఈ రోజు, మరుసటి రోజు రెండు ఒకేలా ఉండకూడదు." ( ఈ ఉదాహరణలు ముందు కూడ ప్రస్తావించడం జరిగింది.) " ఒకరి గడిచిన రోజు, మరియు నేటి రోజు సత్కార్యములలో అభివృద్ధి చెందకుండా సమానముగా ఉన్నచో అతడు నష్టపోవుచున్నాడని అర్థం. ఒకవేళ మానవుడు దేవున్ని విశ్వసించేవాడే అయినచో, అతనిపై పూర్తి నమ్మకమును కల్గి ఉన్నవాడే అయినచో అతడు ఏనాడు వృధా చేయబడడు. పైగా అతని ఒక్కరి వలన కొన్ని లక్షల మంది ప్రాణాలు కాపాడబడుతాయి. "

(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 137-138, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్)

ఇంతకు ముందే ఉదాహరణ ఇవ్వడం జరిగింది. ఒక సజ్జనుడు నావాలో ప్రయాణం చేస్తుండగా అతని కోసం కొన్ని వేల మందిని కాపాడడం జరిగింది. అల్లాహ్ తాలా అతని భక్తుల పట్ల అంతటి పౌరుషంను కల్గి ఉంటాడు.

మన ఆయుధం దుఆ. అందుకే దుఆ వైపు వారు మనకు శ్రద్ధను కల్పించుతూ ఇట్లనిరి: "మసీహ్ మౌవూద్ గురించి ఎక్కడ కూడ అతడు ఖడ్గంను పట్టుకొనునని పేర్కొనబడలేదు. పైగా అతడు యుద్ధం చేయునని కూడ ఎక్కడ వ్రాయబడలేదు. మసీహ్ శ్వాసతో అవిశ్వాసులు మరణించెదరని మాత్రమే వ్రాసి ఉంది. అనగా అతడు కేవలం దుఆ ద్వారనే కార్యములన్ని చక్కబెట్టును." మరల వారిట్లనిరి: "మన సాధించాలనుకున్న ఈ లక్ష్యాలన్ని కేవలం దుఆలతోనే సాధ్యమగుతాయి. దుఆకు చాలా శక్తి గలదు. " మరల వారిట్లనిరి: " ఒకసారి ఒక చక్రవర్తి మరొక దేశంపై దండయాత్ర చేయుటకు బయలుదేరెను. దారిలో ఒక బిచ్చగాడు రాజుగారి గుర్రపు త్రాడును పట్టుకొనెను." (ఇది ఒక కథగా చెప్పుకోబడుతుంది) "నీవు ముందుకు వెళ్ళకుము, లేనిచో నేను నీతో యుద్ధం చేయుదునని హెచ్చరించెను. అందుకు చక్రవర్తి ఆశ్చర్యముతో నీవు ఒక యాచకుడివి, నీవు నాతో ఎలా యుద్ధము చేయుదువని ప్రశ్నించెను. ఆ యాచకుడు నేను వేకువజామున చేయు






దుఆల ఆయుధంతో నీతో యుద్ధము చేయుదునని సమాధానం ఇచ్చెను.” (అనగా తహజ్జుద్ నమాజ్ మరియు దుఆలతో) “ అందుకు చక్రవర్తి నేను ఆ విధముగా నీతో పోరడలేనని సమాధానం ఇచ్చి వెనుదిరిగి పోయెను.” (దుఆలకు అంతటి శక్తి ఉండును. ఈ విషయమును తెల్పుచు మరల ఇట్లనిరి:) “ మొత్తానికి అల్లాహ్ తాలా దుఆకు ఎంతో శక్తిని ఇచ్చెను. అల్లాహ్ తాలా పదే పదే నాకు తన సువార్తవాణుల ద్వారా ఏది జరగాలన్న దుఆతోనే సాధ్యమగునని సందేశమునిచ్చెను. కావున దుఆయే మన ఆయుధం. ఆ ఆయుధం కాకుండా మరే ఆయుధం మన వద్ద లేదు. మనము గోప్యముగా అడిగిన దానిని అల్లాహ్‌తాలా బహిరంగముగా మనకు అందిచును. గడిచిన ప్రవక్తల సమయంలో కూడ కొందరు దృష్టులకు ప్రవక్తల ద్వారా శిక్ష విధించడింది.” (అనగా యుద్ధాల ద్వారా శిక్షించబడ్డారు.) “ కాని మనము బలహీనులము, శక్తిలేని వారమని అల్లాహ్ తాలా ఎరుగును. అందుకే అతడు మన పనులన్ని తన హస్తములోకి తీసుకొనెను. ఇస్లాం కొరకు నేడు ఈ ఒక్క మార్గం మిగిలి ఉన్నది. కాని అజ్ఞాన ముల్లాలు, అవివేక తత్వజ్ఞానులు ఈ విషయాన్ని అర్థం చేసుకోవడం లేదు. ఒకవేళ మన కొరకు యుద్ధం అనుమతించబడినచో అందుకు తగిన శక్తి సామర్థ్యలను కూడ మనకు అందించును. మన దుఆలన్ని ఒక స్థాయికి చేరుకున్నచో మన శత్రువులు స్వయముగా నాశనమగుదురు.”

(ఈ విషయాన్ని మనము అర్థం చేసుకోవాలి. వారు తెల్పినట్లుగా మన దుఆలన్ని ఒక స్థాయికి చేరుకున్నచో, ఆ ప్రామాణికమునకు చేరుకున్నచో మన శత్రువులందరు స్వయముగా నాశనమవడాన్ని దేవుడు మనకు చూపిస్తాడు. వారికి ఎంత మంది శత్రువులు ఉండిరో వారందరు వారి కాలంలోనే అవమానమునకు గురై నాశనమైపోయారు. ఒకవేళ మనము నేడు విజయము సాధించదలచినచో ఈ దుఆల ద్వారనే విజయమును సాధించవచ్చును. అందుకోసం మనము ప్రయత్నం చేయాలి.)

మరల వారిట్లనిరి: “ మన దృష్టిలో దుఆను మించిన మరోక ఆయుధము లేదు. అల్లాహ్ తాలా తన ధర్మాన్ని ఏ మార్గం ద్వారా అభివృద్ధి చేయాలనుకుంటున్నాడో ఆ మార్గాన్ని గ్రహించినవాడు సజ్జనుడు. ”

(మల్ఫూజాత్ సంపుటి 9, పుట 27-28, ఎడిషన్ 1985, ప్రచురణ ఇంగ్లాండ్).

కావున అల్లాహ్ తాలా తన ధర్మాన్ని అభివృద్ధి పర్చుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఇచ్చిన ఆయుధమునే వారిని అనుచరించు వారు కూడ ఉపయోగించాలి. ఈ ఆయుధమే ఇన్షా అల్లాహ్ మనలను కష్టాల నుండి కాపాడును, మన శత్రువులను నాశనం చేయును. అందుకే ఈ విషయం వైపు ప్రతి అహ్మది ప్రత్యేక శ్రద్ధను కనబర్చాలి.

చివరిగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తన సమాజం కోసం మరియు అహ్మదీయేతరుల కోసం చేసిన దుఆను మీ ముందు ప్రస్తావించెదను.

رَبِّ یَارَبِّ اِسْمَعْ دُعَائِیْ فِیْ قَوْمِیْ وَتَضَرُّعِیْ فِیْ اِخْوَتِیْ اِنِّیْ اَتَوَسَّلُ اِلَیْکَ بِنَبِیِّکَ خَاتَمِ النَّبِیِّیْنَ وَشَفِیْعٍ وَ مُشَفَّعٍ لِّلْمُذْنِبِیْنَ۔ رَبِّ اَخْرِجْهُمْ مِنَ الظُّلُمَاتِ اِلٰی نُوْرِکَ۔ وَمِنْ بَیْدَاءِ الْبُعْدِ اِلٰی حُضُوْرِکَ۔ رَبِّ ارْحَمْ عَلَی الَّذِیْنَ یَلْعَنُوْنَ عَلَیَّ وَاحْفَظْ مِنْ تَبِّکَ قَوْمًا یَقْطَعُوْنَ یَدَیَّ وَاَدْخِلْ هُدٰکَ فِیْ جَذْرِ قُلُوْبِهِمْ وَاعْفُ عَنْ خَطِیْئَاتِهِمْ وَذُنُوْبِهِمْ وَاغْفِرْ لَهُمْ وَعَافِهِمْ وَوَادِعْهُمْ وَصَافِهِمْ وَاَعْطِهِمْ عُیُوْنًا یُبْصِرُوْنَ بِهَا وَاٰذَانًا یَسْمَعُوْنَ بِهَا وَقُلُوْبًا یَفْقَهُوْنَ بِهَا وَاَنْوَارًا یَّعْرِفُوْنَ بِهَا وَارْحَمْ عَلَیْهِمْ۔ وَاعْفُ عَمَّا یَقُوْلُوْنَ فَاِنَّهُمْ قَوْمٌ لَا یَعْلَمُوْنَ۔ رَبِّ بِوَجْهِ الْمُصْطَفٰی وَدَرَجَتِهِ الْعُلْیَا وَالْقَائِمِیْنَ فِیْ اٰنَاءِ اللَّیْلِ وَالْغَازِیْنَ فِیْ ضَوْءِ الضُّحٰی وَرِکَابٍ لَکَ تُعَدُّ لِلسُّرٰی وَرِحَالٍ تُشَدُّ اِلٰی اُمِّ الْقُرٰی۔ اَصْلِحْ بَیْنَنَا وَبَیْنَ اِخْوَانِنَا۔ وَافْتَحْ اَبْصَارَهُمْ وَنَوِّرْ قُلُوْبَهُمْ وَفَهِّمْهُمْ مَا فَهَّمْتَنِیْ وَعَلِّمْهُمْ طُرُقَ التَّقْوٰی۔ وَاعْفُ عَمَّا مَضٰی۔ وَاٰخِرُ دَعْوَانَا اَنِ الْحَمْدُ لِلّٰهِ رَبِّ السَّمٰوٰتِ الْعُلٰی۔ (آئینہ کمالات اسلام، روحانی خزائن، جلد 5، صفحہ 22 تا 23)

ఓ నా సంరక్షకుడా! నా జాతి పట్ల నా దుఆను, నా సోదరుల పట్ల నా మొరను ఆలకించు. నీ ప్రవక్త ఖాతమున్నబియ్యాన్, పాపత్ములకు మోక్షము కల్పించువారు, ఎవరి షిఫారిస్సును నీవు స్వీకరించెదవో అట్టి మహానుభావుడిని మధ్యవర్తిగా నిలబెట్టి నేను నిన్ను వేడుకుంటున్నాను. ఓ మా సంరక్షకుడా! వారిని అంధాకారము నుండి ప్రకాశం వైపు తీసుకరమ్ము. నీ హస్తముల ద్వారా వారిని దూరం నుండి నీదగ్గరకు తీసుకరమ్ము. ఓ నా సంరక్షకుడా! నన్ను శపించు వారిని, నా చేతులను కోసివేయాలని చూసువారిని కరుణించుము. ఈ జాతిని వినాశనం నుండి కాపాడుము. నీ మార్గదర్శనమును వారి హృదయాలలో నాటుము. వారి పొరపాటులను, తప్పులను మన్నించుము. వారిని క్షమించుము. వారికి శ్రేయస్సును ప్రసాధించుము. వారిని సంస్కరించుము, వారిని పరిశుద్ధులను చేయుము. వారికి కనువిప్పు చేయు కన్నులను, ఆలకించునట్టి చెవులను, అర్థం చేసుకొను మనస్సును ప్రసాధించుము. అవగాహణ కల్పించు తేజస్సును అనుగ్రహించు. వారిపై దయ చూపుము. వారి మాటలను పట్టించుకోకుము. ఎందుకనగా ఆ జాతి ప్రజలు అజ్ఞానులు. ఓ మా సంరక్షకుడా! హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు నీ ఉన్నత స్థాయి సాక్షిగా,రాత్రివేళలో ప్రార్ధనలు సల్పుచూ, పగలు యుద్ధాలు చేయు వారి సాక్షిగా, మరియు (నీ ప్రీతి కోసం) రాత్రివేళలో ప్రయాణానికి సిద్దము చేయు వాహనాల సాక్షిగా, మతృభూమి వైపు ప్రయాణం చేయు వాహనాల సాక్షిగా వేడుకొనునదేమనగా మా మధ్యలో, మా సోదరుల మధ్యలో సంధి చేయుము. వారి కన్నులను తెరిపించుము, వారి హృదయాలను ప్రకాశింపజేయుము, నీవు నాకు నచ్చజెప్పిన విషయాలన్నింటిని వారికి కూడ నచ్చజెప్పుము. వారికి దైవభీతి మార్గాలను నేర్పించుము. గడిచిన వాటిని తుడిచివేయుము. ఆ సకలలోకాల సంరక్షకుడికే సకల సంకీర్తనలు. అతడే ఎత్తైన ఆకాశాల పోషకుడు. ఇదే మా చివరి దుఆ.

అల్లాహ్ తాలా ముస్లిం సమాజపు కన్నులను తెరుచుగాకా!, వీరు అల్లాహ్ తాలా పంపిన అవతారున్ని వ్యతిరేకించే బదులు అతనిని స్వీకరించి అతనికి సహాయకులుగా నిలుచుదురు గాకా!, అల్లాహ్ తాలా మనకు కూడ దుఆల హక్కులను నెరవేర్చు అవకాశమును కల్గించు గాకా!, ప్రత్యేకించి జల్సా సాలాన ఖాదియాన్‌లో పాల్గొన్న వారందరు దుఆల వైపు శ్రద్ధచూపుదురు గాకా!, జల్సాలో పాల్గోనుటను తమ ఆధ్యాత్మిక మార్పునకు మూలం చేసుకొందురు గాకా!, అల్లాహ్ తాలా మనందరికి ఈ అవకాశమును కల్పించుగాకా!. (ఆమీన్). ☆ ☆ ☆

# యుగ పురుషుడు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశము

కేవలం మాటల ద్వారనే కాకుండా ఆచరించి చూపగల వారి అవసరమే మాకు గలదు.......... ఇస్లాం ప్రచార నిమిత్తం ఇట్టి స్వభావం గల వారి పర్యటనలే శ్రేయస్కారం, కాని ఈ మార్గంలో తమ జీవితాలను అర్పించగల ఇట్టి యోగ్యులు ఎలా చేజిక్కగలరు, ఇస్లాంను వ్యాపింపజేయుట కొరకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరులు కూడ సుదూర ప్రాంతాల పర్యటనలకు వెళ్ళేవారు, నేడు చైనా దేశంలో నున్న కోట్లాది ముసల్మానులను గమనించి నట్లయితే ఆ దేశంనకు కూడ ప్రవక్త గారి అనుచరులు చేరుకున్నట్లు తెలుస్తుంది.

నేడు కూడ ఆ విధముగానే ఇరవై లేదా ముప్పై మంది వివిధ సుదూర దేశాలకు వెళ్ళినట్లయితే ప్రపంచంలో ఇస్లాం ప్రచారంను అతి తొందరగా వ్యాపింప జేయగలము, కాని ఎప్పటి వరకయితే మా ఆశయంతో తృప్తి చెందు వ్యక్తులు తారసపడరో అప్పటి వరకు మేము వారికి పూర్తి అధికారములు ఇవ్వలేము, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుచరులు ఎంతటి శ్రమజీవులు, తృప్తి గల వారనగా కొన్ని సంధర్బాలలో కేవలం చెట్ల ఆకులనే భుజించి ఆకలి తీర్చుకొనేవారు......

కావునా జమాఅత్ సేవ దృక్పథంతో ఒకవేళ ఇట్టి ప్రావీణ్యం మరియు అర్హతలు గల వ్యక్తులు ముందుకు వచ్చి వారు కేవలం ఈ జమాఅత్‌ను గూర్చి ఇతరులకు తెలియ జేసిన కూడ చాలా లాభము చేకూరుతుందనే నమ్మకము ఏర్పడగలదు. **(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 241-242)**

# జుమా ప్రసంగము

అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు ధన త్యాగము చేయు ఆలోచన గల వ్యక్తి అల్లాహ్ తఆలా కృపానుసారము నేడు అహ్మది తప్ప మరెవరు లేరు. బహుశ ఇతరులలో కొందరు అల్లాహ్ ప్రీతిని పొందుటకు ఖర్చు చేయువారు, తమ శక్తి సామర్థ్యములు అనుగుణముగా ఖర్చు చేయువారు కూడ ప్రపంచములో కొందరు ఉంటారు. కాని ఒక సమాజము పరంగా కేవలం ప్రపంచములో ఒక అహ్మదియ్య జమాఅత్‌యే ఖర్చు చేయుచున్నది. అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు, పేదల, అవసరము గల వారికి సహాయము చేయడమే కాక ధర్మ ప్రచారము, ఇస్లాం నిజమైన చిత్రమును ప్రపంచానికి చూపుటకు తమకు భారమైనను సామూహికంగా ధన త్యాగములను కేవలం ఒక అహ్మదియ్య జమాఅత్‌యే చేయుచున్నది

హదీసె ఖుద్సీలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. " అల్లాహ్ తఆలా ఇట్లనెను. ఓ ఆదమ్ కుమారులారా! నీవు నీ నిధిని నా వద్ద కూడబెట్టి నిశ్చింతగా యుండుము. దహనమయ్యే ప్రమాదము లేదు, నీటిలో మునిగిపోయే ప్రమాదము లేదు, ఏ దొంగకు దొంగలించే అవకాశము కూడ లేదు. నా వద్ద నిల్వచేసిన నిధిని, నీకు అత్యంత అవసరమైన రోజున నేను పూర్తిగా నీకు అందింతును."

ఎంతో ఉత్సాహముతో ప్రజలు ధన త్యాములు చేయుచున్నారు. అది కూడ అనుచర వర్గీయుల నడవడికను అనుసరిస్తూ. అనగా ధన త్యాగపు ప్రకటణ వినగానే అనుచరులు బాజారుకు వెళ్ళేవారు, వారు సంపాదించిన కొద్దిపాటి సంపదనను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అప్పగించేవారు. ఈ ఉదాహరణలు నేడు కూడ మనకు కనిపించును.

చందా శుభముల వలన కష్టాలు తొలిగిపోయి, విశ్వాసము పటిష్టమయ్యే మరొక సంఘటన కూడ గలదు. అయివరి కోస్ట్‌లో దిపింకూ అనే జమాఅత్ గలదు. ఆ జమాఅత్‌కు చెందిన యాకూబ్ అనే ఒక అహ్మది మిత్రులు ఇలా తెల్పిరి: నేను చాలా కాలం నుండి అహ్మదియుడినే, కాని చందా వ్యవస్థలో బాగసామ్యుడను కాలేదు. గతంలో నీ జీవితం అనేక సమస్యలతో సతమతమవుచుండేది. కొన్ని సార్లు పిల్లలు అనారోగ్యమునకు గురి కాగా, మరి కొన్ని సార్లు పంటలో నష్టము కలిగేది. కాని గత మూడు సంవత్సరాలుగా నేను వక్ఫే జదీద్ చందా వ్యవస్థలో బాగసామ్యుడనైనాను. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన నేను చందా వ్యవస్థతో శాశ్వత బాగాసామ్యుడనైన తరువాత నా జీవితమే మారిపోయింది. ప్రస్థుతం నా పిల్లలు గతంలో కన్న ఆరోగ్యముగా ఉన్నారు. దైవానుగ్రహం కూడ అధికముగానే చేకూరుతుంది.

నసర్ వాంగా జమాఅత్‌కు చెందిన ఒక యువకుడిని గూర్చి ఇలా వ్రాసిరి. వారు చాలా స్వచ్ఛతల గలవారు. ఆర్థిక కార్యదర్శిగా బాధ్యతలు కూడ చేపట్టుచుండిరి. వారు చందా చెల్లించిన నాటి నుండి వారి వ్యాపారంలో అల్లాహ్ తాలా లెక్కలేనంత సంపదను హెచ్చించాడు. క్రైస్తవ కుటుంబం నుండి వచ్చిన వారి శ్రీమతి కూడ ధార్మిక సేవా, దైవ మార్గంలో ఖర్చు చేయుట వలన ఇంతటి సంపధ లభించినదని లేనిచో వారి అప్పులే తీరేవి కావని తెల్పినారు.

అల్లాహ్ తాలా ధన త్యాగాము చేయువారందరి ధనములో, సంతానంలో అసంఖ్యాక శుభములను కల్గించుగాకా!, వారి విశ్వాసం, స్వచ్ఛతను వృద్ధి చేయుగాకా!, ప్రతి ఒక్కరు అల్లాహ్ తాలా ప్రీతికి అనుగుణముగా వారి ఆచరణలు, సంభాషణలు కొనసాగించుగాకా!.

నమాజ్‌ల తరువాత నేనొక ప్రత్యక్ష జనాజ నమాజ్‌ను చదువించెను. గౌ॥ అలి గోహర్ మునవ్వర్ తండ్రి వజిహ్ మునవ్వర్ గారిది. యు.కేలోని ఆల్డర్‌షాట్‌కు చెందిన వారు. 23 డిసంబర్ 2017న తమ కుటుంబముతో జర్మని వెళ్ళుచుండగా కోలన్ పట్టణ సమీపంలో కారు దుర్ఘటన సంభవించగా, 5 సంవత్సరాల వయస్సు గల ఈ బాలుడు పరమపదించెను. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అల్లాహ్ తాలా బాలలను వెంటనే స్వర్గములో చేర్చుతాడు. అల్లాహ్ తాలా వారి తల్లిదండ్రులకు సహనంను అనుగ్రహించుగాకా!, వారికి పూర్వము కన్న ఉత్తమమైన ప్రతిఫలము అందించుగాకా!

**సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 05 జనవరి 2018 (05 తబ్లిఘ్ 1397 హి.ష) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔

صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

విశ్వాసులకు పవిత్ర ఖుర్ఆన్‌లో అనేక చోట్ల ధన త్యాగము గురించి సూచించబడెను. ఒక చోట అల్లాహ్ తఆలా ఇట్లనెను. وَمَا تُنْفِقُوْا مِنْ خَيْرٍ فَلِاَنْفُسِكُمْ (అల్ బఖ్రహ్: 273). అనగా ధనములోని మీరేమియును వినియోగించినచో అది మీ మేలు కొరకే. విశ్వాసులు అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు మాత్రమే వినియోగిస్తారని వారి లక్షణము కూడ వెంటనే తెలిపెను. ఇట్లనెను. وَمَا تُنْفِقُوْنَ اِلَّا ابْتِغَآءَ وَجْهِ اللّٰهِ (అల్ బఖ్రహ్: 273). మీరు అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకే వినియోగిస్తారు. ఈ ఆలోచనతో తమ ధనమును అల్లాహ్ తఆలా మార్గములో వినియోగించు వారెంత అదృష్టవంతులు. అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు ధన త్యాగము చేయు ఆలోచన గల వ్యక్తి అల్లాహ్ తఆలా కృపానుసారము నేడు అహ్మది తప్ప మరెవరు లేరు. బహుశ ఇతరులలో కొందరు అల్లాహ్ ప్రీతిని పొందుటకు ఖర్చు చేయువారు, తమ శక్తి సామర్థ్యములు అనుగుణముగా ఖర్చు చేయువారు కూడ ప్రపంచములో కొందరు ఉంటారు. కాని ఒక సమాజము పరంగా కేవలం ప్రపంచములో ఒక అహ్మదియ్య జమాఅత్‌యే ఖర్చు చేయుచున్నది. అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు, పేదల, అవసరము గల వారికి సహాయము చేయడమే కాక ధర్మ ప్రచారము, ఇస్లాం నిజమైన చిత్రమును ప్రపంచానికి చూపుటకు తమకు భారమైనను సామూహికంగా ధన త్యాగములను కేవలం ఒక అహ్మదియ్య జమాఅత్‌యే చేయుచున్నది. ఈ ఖర్చు ఒక వ్యక్తి కోసము చేయుచున్నను, ధార్మికము కోసం చేయుచున్నను దైవప్రీతియే వారి ఆకాంక్షె ఉండును. అల్లాహ్ తాలా ఉనికికి ఎలాంటి ధనము అవసరము లేదు. అతని ప్రీతి కొరకు ఖర్చు చేయడమనగా అతని సృష్టి అయినా మానవుని శ్రేయస్సు కొరకు లేదా అతని ధర్మమును వ్యాపింపజేయుటకు ఖర్చు చేయుచున్నారని అర్థం.

అల్లాహ్ తఆలా పేరున హదీసె ఖుద్సీలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. " అల్లాహ్ తఆలా ఇట్లనెను. ఓ ఆదమ్ కుమారులారా! నీవు నీ నిధిని నా వద్ద కూడబెట్టి నిశ్చింతగా యుండుము. దహనమయ్యే ప్రమాదము లేదు, నీటిలో మునిగిపోయే ప్రమాదము లేదు, ఏ దొంగకు దొంగలించే అవకాశము కూడ లేదు. నా వద్ద నిల్వచేసిన నిధిని, నీకు అత్యంత అవసరమైన రోజున నేను పూర్తిగా నీకు అందింతును."

(కన్జుల్ ఆమాల్, సంపుటి6, పుట 352, హదీస్ 16021)

కావున మనము బాహ్యాముగా ఖర్చు చేయుచున్నామని భావించుచున్నది, అల్లాహ్ తాలా ప్రీతి కోసం ఖర్చు చేయుచున్న దానిని గూర్చి అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు. నా ప్రీతి కొరకు మీరు ఖర్చు చేయుచున్నది, లేదా నేను ఆదేశించిన లక్ష్యాన్ని పొందుటకు మీరు ఖర్చు చేయుచున్నది, వాస్తవానికి మనము ఖర్చు చేయడం అనబడదు. అది మన ఖాతాలో జమ చేయబడుచున్నది. మీకు అవసరమున్నప్పుడు అల్లాహ్ తఆలా దానిని తిరిగి మీకందించును.

మరో కథనములో ఇట్లు గలదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ప్రళయ దినమున లెక్కలు ముగిసే వరకు అల్లాహ్ తఆలా మార్గములో ఖర్చు చేసినవారు తాము దైవ మార్గములో ఖర్చు చేసిన ధన ఛాయలో యుందురు.

(మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 5, పుట 895, హదీస్ 17466)

కాని అల్లాహ్ తఆలాకు అపవిత్ర ధనము ఇష్టము లేదని కూడ దానికి

తోడు వారు నిబంధన విధించిరి. తప్పుడు పద్ధతితో సంపాదించిన ధనము అతనికి ఇష్టము లేదు. పవిత్ర సంపాదన, కష్టపడి సంపాదించిన ధనమును అతని మార్గములో ఖర్చుచేసెనినచో అది ఆమోదించబడును.

(సహి బుఖారి, కితాబుత్తోహీద్, బాబ్ ఖౌలల్లాహ్ తాలా తఅరుజుల్ మలాఇకతు.... హదీస్ 7430)

కావున మనము ఖర్చు చేయు ధనము పవిత్రమైనదిగా ఉండాలనే విషయాన్ని మనము ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు ఏంతో కష్టపడి, అభిమానంతో, దైవప్రీతిని పొందాలనే దృక్పథంతో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రకటించిన ధన పిలుపులో పాల్గొనుటకు సంపాధించేవారు, చందాలు చెల్లించేవారు, దాన ధర్మములు చేసేవారు. ఒక కథనములో ఇట్లు ప్రస్తావన లభించును: హజ్రత్ అబూ మసూద్ అన్సారి ఇట్లనిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దానము, ధన త్యాగము గురించి ఆదేశించినప్పుడు మాలోని కొందరు బాజారుకు వెళ్లి అక్కడ కష్టపడి కూలీ పని చేసేవారు. అనంతరం తనకు లభించే కూలీ డబ్బును ఆ పిలుపులో వినియోగించే వారు.

"ముద్అ" ధాన్యమును కొలచునట్టి లేదా తూకం వేయునట్టి కొలమానపు పరికరం. దీని పరిమాణం కిలోగ్రాముకు సమానముగా లేదా అంతకన్న తక్కువగానైన ఉంటుంది. మొత్తానికి అనుచరులు ఇలా తెల్పిరి: ఆనాటి పరిస్థితులలో త్యాగము చేయుటకు బాజారుకు వెళ్ళి కష్టించి సంపాదించి ఖర్చు చేసేవారు. అందుకు ఫలితముగా అల్లాహ్ తాలా వారికి ఈ ప్రపంచములోనే ఎంతగా అనుగ్రహించదనగా ఒక్కొక్కరి వద్ద సుమారుగా లక్షల కొలది దిరహం, లేదా దీనారులు ఉండేవి.

(సహి బుఖారి, కితాబుజ్జకాత్ , బాబ్ అత్తకున్నార్ హదీస్ 1416)

హజ్రత్ అబూ బకర్ సిద్దీఖ్ రజియల్లాహు తఆలా అన్హు గురించి ఒక కథనములో ఇట్లు గలదు. వారు ఇస్లాంలో చేరినప్పుడు వారి వ్యాపారము, ఆస్థులే కాక వారి వద్ద నలుబై వేల అశ్రఫీలు యుండెను. వాటన్నింటిని ధర్మము కొరకు వినియోగించాలని వారు నిర్ణయించుకొనిరి. ఆదే విధముగా వినియోగించిరి. వారు ప్రస్థానము చేసినప్పుడు వార వద్ద ఐదు వందల అశ్రఫీలు మాత్రమే మిగిలి యుండెను.

(అత్తబుకాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 91, )

ఆ కాలములో యున్న బంగారు అశ్రఫీల ధర నేడు లెక్కించినచో బహుశా పదకొండు పన్నెండు మిలియన్ల పౌండ్లు కావచ్చును. మనము చూస్తున్నట్లుగా మన వఖ్ఫెజదీద్ ప్రపంచ చందా కన్న వారి ధనము అధికముగా ఉండెను. అనగా అనుచరుల పరిస్థితి అలా ఉండెను. తమ వద్ద ఏమియును లేని వారు కష్ట పడి కొన్ని అణాలు, లేదా పైసలను లేదా కొన్ని రూపాయలను చెల్లించుటకు ప్రయత్నించిరి. ఎంతో కొంత యున్నవారు ఇబ్బంది పడి లెక్క చేయక అల్లాహ్ తఆలా మార్గములో నిస్సంకోచముగా ఖర్చు చేశారు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అనుచరులలో కూడ మనము ఈ త్యాగ స్ఫూర్తిని చూడవచ్చును. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ (రజి) త్యాగ కథనములు వింటుంటాము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రకటించిన ప్రతిసారి వారు అనంతమైన త్యాగము చేసిరి. అదే విధముగా హజ్రత్ ఉమ్మె నాసిర్ తండ్రి అయిన హజ్రత్ డా॥ ఖలీఫా రషీదుద్దీన్ గారు కూడ త్యాగము చేసిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రకటనను వారు విన్నప్పుడు ఇంత పెద్ద ప్రకటన చేసే వ్యక్తి అసత్యుడు కాలేడని భావించి తక్షణమే బైఅత్ చేసిరి. అనంతరం ధన త్యాగములో సదా ముందు వరుసలో యుండిరి. వృత్తిపరంగా వారు వైద్యులు, ప్రభుత్వ ఉద్యోగిగా పని చేసేవారు, ధనవంతులే కాక మంచి ఆదాయము కలవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం వారిని తమ పన్నెండు అనుచరులలో ఒకరిగా పరిగణించిరి. హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్హు ఇట్లనేవారు. వారు సంస్థ కొరకు ఎంతగా ధన త్యాగము చేశారనగా ఇక భవిష్యత్తులో ఎలాంటి త్యాగము చేయవలసిన అవసరం లేదని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం వారికి పట్టా ఇచ్చియుండిరి. మొత్తానికి వారు త్యాగాలు చేసినారు. పట్టా లభించినది కదా అని వారు త్యాగాలను వదిలిపెట్ట లేదు. త్యాగాలను చేస్తూనే పోయారు. గుర్దాస్పూర్ వాజ్యము నడుచుచున్న సమయమున ఖర్చులు పెరుగుచున్నాయి, వాజ్యపు ఖర్చులున్నవి, ప్రత్యేకంగా లంగర్ ఖానా (సత్రము) ఖర్చులు పెరిగినవని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సూచించిరి. పిలుపునిచ్చిరి. ఎందుకనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అక్కడ విడిది చేసినందున గుర్దాస్పూర్లో కూడ లంగర్ (సత్రము) నడుచుచుండెను. ఖాదియాన్లో కూడ లంగర్ నడుచుచుండెను. రెండు చోట్ల లంగర్ నడుచుచుండెను. అందుకే చందా గురించి పిలుపునిచ్చిరి. ఈ పిలుపు గురించి తెలిసిన రోజే ఖలీఫా రషీదుద్దీన్ గారికి దైవికముగా వేతనము లభించెను. నేడు లక్షలకు సమానమైన ఆ నాటి నాలుగు వందల యాభై రూపాయల తమ మొత్తం వేతనమును వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంనకు అందజేసిరి. తమ కుటుంబ అవసరాల కొరకు కూడ కొంచెం వుంచుకోగలరని ఎవరో ఒకరు వారితో అనగా వారిట్లు సమాధానమిచ్చిరి. ధర్మము కొరకు అవసరమున్నదని దేవుని మసీహ్ అన్నప్పుడు నేనెవరి కొరకు మిగుల్చుకోగలను.

(జల్సా సాలాన ఉపన్యాసములు 1926, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 9, పుట 403).

ధర్మమునకు అవసరమున్నప్పుడు మొత్తం ధర్మ అవసరమునకే వెళ్ళును.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంతో ప్రేమతో తమలో గల కొందరు నిరుపేద అహ్మదీయులను గూర్చి, వారి త్యాగాలను గూర్చి తెల్పుచు ఇట్లనిరి. నా జమాఅత్ సభ్యుల ప్రేమ, వినమ్రతను చూసి నేను ఆశ్చర్యపోతున్నాను. వారిలో అతి తక్కువ సంపాదన గల వారు ఉదా॥ మియాం జమాలుద్దీన్, ఖైరుద్దీన్, ఇమాముద్దీన్ కాశ్మీరీ నా గ్రామమునకు సమీపములో యుంటారు. ఆ ముగ్గురు సోదరులు నిరు పేదలు. 3 లేదా 4 ఆణాలకు రోజు కూలీ చేస్తారు. కాని ఉత్సాహముతో నెలవారీ చందాలో పాల్గొంటారు. క్రమం తప్పకుండా చందా చెల్లిస్తారు.

మరల వారిట్లనిరి. మరొక మిత్రుడు మియాం అబ్దుల్ అజీజ్ పట్వారీ వినమ్రతను చూసి కూడ నాకు ఆశ్చర్యము కల్గుతుంది. అతి తక్కువ సంపాదన యున్నను "దైవ మార్గములో ఖర్చు కావాలని నేను ఆశించుచున్నాని" ఒక రోజు వంద రూపాయలిచ్చి వెళ్ళిపోయెను. ఆ నిరుపేద ఆ వంద రూపాయలను బహుశా కొన్ని సంవత్సరాల పాటు కూడబెట్టి ఉండవచ్చును. కాని అల్లాహ్ ప్రేమ దైవ ప్రీతిని ఉప్పొంగించెను.

(జమీమ రీసాల అంజామే ఆథమ్, రూహాని ఖజాయిన్ సంపుటి 11, పుట 313-314)

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుల త్యాగాలను గూర్చి నేను ఒకటి రెండు ఉదాహరణలను ప్రస్తావించాను. అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గాని అనుచరుల త్యాగాలను గూర్చి ఒకటి రెండు ఉదాహరణలను నేను మీ ముందు ప్రస్తావించాను. ఈ ధన త్యాగముల పరంపర అల్లాహ్ తఆలా ఆదేశము ప్రకారమే కొనసాగుచున్నది. అల్లాహ్ తఆలా కృపానుసారము నేడు కూడ ఈ పరంపర హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్లో కనిపించు చున్నది. అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్నకు కల్పించి నటువంటి త్యాగ భావనను ప్రపంచములో మరెవరికి కల్గించలేదు. దీని అనన్య ఉదాహరణలు మనము ప్రతి సంవత్సరం చూడవచ్చును.

గత సాంప్రదాయము ప్రకారము జనవరి మొదటి ఖుత్బాలో వఖ్ఫె జదీద్ క్రొత్త సంవత్సర ప్రకటన చేయబడును. కనుక వఖ్ఫె జదీద్లో ధన త్యాగము చేయువారి కొందరి విశ్వాసపూరిత సంఘటనలను నేను ప్రస్తావింతును. వారి త్యాగాల వలన అల్లాహ్ తాలా వారికి ఈ ప్రపంచములోనే ఏవిధముగా అనుగ్రహిస్తున్నాడో, వారి విశ్వాస పటిష్టతకు అది ఏ విధముగా దొహదపడుతుందో మనకు తెలుస్తుంది.

ఎంతో ఉత్సాహముతో ప్రజలు ధన త్యాములు చేయుచున్నారు. అది కూడ అనుచర వర్గీయుల నడవడికను అనుసరిస్తూ. అనగా ధన త్యాగపు ప్రకటణ వినగానే అనుచరులు బాజారుకు వెళ్ళేవారు, వారు సంపాదించిన కొద్దిపాటి సంపదనను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అప్పగించేవారు. ఈ ఉదాహరణలు నేడు కూడ మనకు కనిపించును.

బుర్కీనాఫాసు అమీర్ గారిట్లు వ్రాసిరి. కారీకి నామముతో ఇక్కడొక జమాఅత్ గలదు. దాని సమీపములో ప్రభుత్వము ఫైబర్ ఆప్టిక్ వైరు భూమిలో పరచుచున్నది. ఒక కిలీ మీటర్ దూరం త్రవ్వే పని మాకివ్వాలని గుత్తేదారునితో జమాఅత్ యువకులు మాట్లాడిరి. పని లభించెను. జమాఅత్ యువకులు కలిసి త్రవ్విరి. దానికి బదులు లభించే ఒక మిలియన్ ఫ్రాంక్ సిఫా అనగా 1250 పౌండ్ల నగదు వఖ్ఫె జదీద్ చందాలో చెల్లించిరి. ఈ ఉత్సాహము నేడు అహ్మదియ్య జమాఅత్లో తప్ప మరెక్కడా కనిపించదు.

అల్లాహ్ తాలా చందాల శుభముల వలన ఏ విధముగా యువకులలో, పిల్లలలో వారి విశ్వాసమును పటిష్టము చేయుచున్నాడో ఈ ఉదాహరణ ద్వారా తెలుసుకుందాము.

బుర్కీనాఫాసులోని బనుఫూర ప్రాంతానికి చెందిన ఒక జమాఅత్ సభ్యుడు తన సంఘటన ఇట్లు వ్రాసిరి. నేనొక ప్రాంతానికి ప్రయాణము చేయవలసి ఉండెను. ఒకవైపు వఖ్ఫె జదీద్ సం॥ ముగుస్తుండగా, మరోవైపు పంట కోతకు వచ్చినది. కోతలు మొదలు పెట్టారు. పంట చేతికి వచ్చిన తరువాత అందులోని పదవ శాతం తీసి చందాలో చెల్లించవలెనని పిల్లలతో

చెప్పి నేను వెళ్లిపోతిని. అనంతరం పిల్లలు పంట మొత్తం ఇంటికి తీసుకొచ్చిరి కాని చందా చెల్లించలేదు. నేను ఇంటికి వచ్చినప్పుడు పిల్లలు దాన్యము మొత్తం ఇంట్లో పెట్టినారని తెలుసుకొని వెంటనే దాన్యము మొత్తం ఇంటి బయట పోయించి చందా భాగము విడదీయాలని చెప్పితిని. పిల్లలు దాన్యమును మొత్తం ఇంటి బయట పోసి చందా భాగము తీసి, మిగతా దాన్యమును మరల ఇంట్లో పోయగా అందులో ఎలాంటి తగ్గుదల కనిపించలేదు. దీనిని చూచి పిల్లలు ఆశ్చర్యపడిరి. చందా కోసం దాన్యము వేరుచేసినను దాన్యము అంతే యున్నది. పిల్లలతో నేనిట్లంటిని. అల్లాహ్ తఆలా మార్గములో ఖర్చు చేసినచో ధనము తగ్గక ఎక్కువగునని అల్లాహ్ తఆలా మీకు చూపెను. వేలాది మైళ్ల దూరాన కూర్చున్న వారి సరైన ఇస్లాం బోధనలపై ఆచరించు వారి విశ్వాసమిది. వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను స్వీకరించారు.

చందా శుభముల వలన కష్టాలు తొలిగిపోయి, విశ్వాసము పటిష్టమయ్యే మరొక సంఘటన కూడ గలదు. అయివరి కోస్ట్‌లో దిపింకూ అనే జమాఅత్ గలదు. ఆ జమాఅత్‌కు చెందిన యాకూబ్ అనే ఒక అహ్మది మిత్రులు ఇలా తెల్పిరి: నేను చాలా కాలం నుండి అహ్మదియుడినే, కాని చందా వ్యవస్థలో బాగసామ్యుడను కాలేదు. గతంలో నీ జీవితం అనేక సమస్యలతో సతమతమవుచుండేది. కొన్ని సార్లు పిల్లలు అనారోగ్యమునకు గురి కాగా, మరి కొన్ని సార్లు పంటలో నష్టము కలిగేది. కాని గత మూడు సంవత్సరాలుగా నేను వఖ్ఫే జదీద్ చందా వ్యవస్థలో బాగసామ్యుడనైనాను. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన నేను చందా వ్యవస్థతో శాశ్వత బాగాసామ్యుడనైన తరువాత నా జీవితమే మారిపోయింది. ప్రస్తుతం నా పిల్లలు గతంలో కన్న ఆరోగ్యముగా ఉన్నారు. దైవానుగ్రహం కూడ అధికముగానే చేకూరుతుంది.

దేవుని ప్రీతిని పొందుటకు నూతన అహ్మదీయులలో కూడ త్యాగస్ఫూర్తిగా ఎంతగా పెరుచున్నదో తెలుపు సంఘటన మరొకటి గలదు. అయివరి కోస్ట్‌కు చెందిన జబులూ అహ్మద్ అనే మిత్రులు కొంత కాలం క్రితమే క్రైస్తవ ధర్మమును వీడి ఇస్లాం ధర్మమును స్వీకరించు భాగ్యమును పొందిరి. తమ పట్టణములో వీరు ఒక్కరే అహ్మదీయులు. క్రమం తప్పకుండా నా జుమా ప్రసంగాలను వినేవారు. అదే విధముగా జమాఅత్ కార్యక్రమాలను కూడ చూసేవారు. చాలా వినమ్రత, స్వచ్ఛత గలవారు. వారు తమ విశ్వాసంలో, వినమ్రతలో ఎంతో అభివృద్ధి చెందారు. బైఅత్ చేసిన తరువాత ఫ్రెంచ్ భాషలో గల లిటరేచర్‌ను చదువడం జరిగింది. ప్రస్థుతం ఒక ఉత్తమ ప్రచారకుడిగా కూడ కొనసాగుచున్నారు. ప్రచారం కూడ చేస్తున్నారు. వారు తమ గ్రామాన్ని వీడి జమాఅత్ సంటర్‌కు సమీపంలో నివాసమును ఏర్పర్చుకున్నారు. ఇస్లాంను గూర్చి చాలా విషయాలు నేర్చుకుండేవారు. ఆ సమయంలో వారికి ఎవరు పని ఇచ్చేవారు కాదు. తమ గ్రామాన్ని వీడడం వలన పనిలో ప్రభావం చూపింది. పని కోసం ఎదురుచూసేవారు. కేవలం వారి భార్యయే గృహ అవసరాలకు సరిపడునంత సంపాదించేవారు. వారికి చందాను గూర్చి తెల్పినప్పుడు వారు ఐదు వేల ఫ్రాంక్ సీఫా చందాగా చెల్లిస్తూ, ఇది నాది మరియు నా కుటుంబ సభ్యుల చందా అని తెల్పిరి. నా పరిస్థితులు సరిగా లేకున్నను నేను చందా శుభముల నుండి దూరం ఉండాలను కోవడం లేదని సమాధానం ఇచ్చిరి.

చందా చెల్లించువారికి ఏ విధముగా ప్రశాంతత లభిస్తుందో తెల్పు మరొక సంఘటన గలదు. అయివరి కోస్ట్‌కు చెందిన మన ముబల్లిఘ్ గారు ఇలా వ్రాసిరి: " బందూకూ " పట్టణమును అయివరి కోస్ట్‌లోనే ముసల్మానుల అడ్డాగా భావించేవారు. అక్కడ ముల్లాలు అధికముగా ఉండేవారు. అక్కడ అబ్దుర్రహ్మాన్ అనే ఒక మిత్రుడు బైఅత్ చేసి జమాఅత్‌లో చేరెను. వారికి ఒక కర పత్రము ద్వారా జమాఅత్‌ను గూర్చిన పరిచయం ఏర్పడింది. వారిట్లు తెల్పిరి: "నేను నాలుగు సంవత్సరాల క్రితం క్రైస్తవ ధర్మమును వీడి కుటుంబ సమేతముగా ఇస్లాంను స్వీకరించాను. అయినా కూడ నా మనస్సుకు తృప్తి కల్గడం లేదు. ఆ సమయంలో జమాఅత్ గురించి నాకు తెలియగానే నేను మిషన్ హౌజ్‌కు వెళ్ళి అక్కడి వారిని కొన్ని ప్రశ్నలు అడిగాను, వారు నా ప్రశ్నలకు సమాధానం ఇచ్చిరి. ఆ తరువాత నేను బైఅత్ చేసి అహ్మదియ్యత్‌ను స్వీకరించాను. నేను డిసంబర్‌లో బైఅత్ చేసినాను. కావున ముబల్లిఘ్ గారు చందా వఖ్ఫేజదీద్ ప్రాముఖ్యతను తెలియజేస్తూ, చందా చెల్లించమని ప్రోత్సహించ సాగిరి. ఆ సమయంలో నా జేబులో 2000ల ఫ్రాంక్ సీఫా ఉండెను. అంఉదలో నుండి ఒక వెయ్యు ఫ్రాంక్ సీఫాను వఖ్ఫే జదీద్ చందాగా చెల్లించాను. అల్ హందులిల్లాహ్ ఆ రోజు నుండి అల్లాహ్ తాలా నా జీవితాన్నే మార్చి వేశాడు. నా పనిలో అసంఖ్యాకమైన శుభములు కలగడం మొదలయ్యాయి. పని చేసే చోట అధికారులు కూడ నన్ను గౌరవిస్తున్నారు. ఒక పరిమిత సంపాధనలో కూడ ఎంతో ఆనంభరితమైన జీవితం కొనసాగుతుంది. వీరు బైఅత్ చేసిన రోజు నుండే చందా వ్యవస్థలో శాశ్వత బాగాసామ్యులైనారు.

అదే విధముగా తంజానియాకు చెందిన ఒక గ్రామవాసి జీనాయి పోలో గారి సంఘటన కూడ ఒకటి గలదు. వారు షతింబా గ్రామానికి చెందినవారు. వారిట్లు తెల్పిరి: చందా చెల్లించు విషయంలో నేను చాలా పిసినారిని, చందాను గూర్చి గుర్తుచేసిన ప్రతి సారి నేను ఏదో ఒక సాకును చూపి తప్పించుకునే వాడిని. మరల ఇట్లనిరి: నేను బొగ్గులు తయారు చేసే పని చేసేవాడిని. నా ఆర్థిక పరిస్థితులు కూడ అంత బాగుండేవి కావు. అందువలనే నేను చందా చెల్లించు విషయంలో ముందువెనుక ఆలోచించేవాడిని. కాని దైవ మార్గములో ఖర్చు అంశంను గూర్చి నాకు అవగాహన కల్గిన తరువాత నుండి నా జీవిత విధానమే పూర్తిగా మారిపోయినది. ఈ సంవత్సరం నేను పంట పండించగా, ప్రతి సంవత్సరం సహజముగా నాకు 7 లేదా 8 బస్తాల ఒడ్లు మాత్రమే పండేవి, కాని ఈ సంవత్సరము ఏకాముగా 56 బస్తాల ఒడ్లు పండినవి. ఇదంతయు అల్లాహ్ తాలా మార్గంలో ఖర్చు చేసిన ప్రతిఫలం. నేను చందా చెల్లించడం ప్రారంభించిన నాటి నుండి నా జీవితమే మారిపోయింది. నా ఆర్థిక స్థితి కూడ మేరుగు పడింది. ప్రస్థుతం నేను 6 గదుల ఇంటి నిర్మాణం చేపట్టాను. జమాఅత్ అతిథులు ఎప్పుడు వచ్చినా మా ఇంటికే రావాలని, నేనే వారికి ఆతిథ్యం ఇవ్వాలనే ఆకాంఓతో ఇంత పెద్ద ఇంటి నిర్మాణం చేపట్టాను. అతడు ఇంత ఎక్కువ మోతాదులో చేయుచున్న ఖర్చును కూడ కేవలం అల్లాహ్ ప్రీతిని, అతని ధర్మము ఔనత్యాన్ని చాటుటకే ఖర్చు చేస్తున్నాడు. ధర్మము కోసం ఖర్చు చేయడానికే ప్రముఖ్యతను ఇస్తున్నాడు.

మాలికి చెందిన ముబల్లిఘ్ గారు ఇలా వ్రాసిరి: ఒక రోజు మన మిషన్ హౌజ్‌కు అబ్దుర్రహ్మాన్ గారు అనే మిత్రులు వచ్చి, నేను బైఅత్ చేయాలను కుంటున్నాని తెల్పిరి. అందుకు మీరు ఎందుకు బైఅత్ చేయాలని అనుకుంటునన్నారని నేను ప్రశ్నించగా, వారిట్లు సమాధానం ఇచ్చిరి. మా తాతా గారు సజ్జనులు, ఇమాం మహ్ది అవతరించారని వారు మాకు తెల్పిరి. అందుకు నిదర్శనముగా " ఇమాం మహ్ది అవతరించిన తరువాత వారి అనుచరులు ఇస్లాంను వ్యాపింప జేయుటకు ఇమాం మహ్ది కి ఆర్థిక సహాయం చేయుదరుని" కూడ తెల్పిరి. నేను గత కొంత కాలముగా మీ రేడియో కార్యక్రమాలను వింటున్నాను. అందులో ఇమాం మహ్ది అవతరణను గూర్చిన ప్రకటన చేయడం జరిగింది. ఆపై ఖలీఫతుల్ మసీహ్ గారి జుమా ప్రసంగమును కూడ ఆలకించాను. అందులో వారు ధన త్యాగమును గూర్చిన సంఘటనలను వివరించసాగిరి. ఫలితముగా మా తాతా గారు తెల్పినట్లుగా ఇమాం మహ్ది అవతరించారని నేను పూర్తి నమ్మకంను కల్గి ఉన్నాను. అందుకోసమే నేను బైఅత్ చేయాలని నిశ్చయించుకున్నాను. ఆ విధముగా వారు బైఅత్ చేసిరి. ఆ తరువాత చందా వ్యవస్థలో శాశ్వత బాగసామ్యమును పొంది క్రమం తప్పకుండా చందాలు కూడ చెల్లించుచున్నారు.

కటిక పేదరికం దరికి చేరిన వారు కూడ ధన త్యాగము చేయుటకు ముందుంటున్నారు. అల్లాహ్ తాలా కూ డా వారికి విచిత్రముగా అనుగ్రహిస్తున్నాడు. వారి విశ్వాసాన్ని పటిష్టము చేయుచున్నాడు. గెంబియా అమీర్ గారు ఇలా వ్రాసిరి: 49 సంవత్సరాల వయస్సుగల ఫాతిమా జాలు అనే ఒక మహిళ పశ్చిమ నయామీనాలోని కుండా గ్రామములో ఉండేవారు. వారికి చందా వఖ్ఫేజదీద్‌ను గూర్చి తెలుపగా, వారిట్లు సమాధానం ఇచ్చిరి: నా వద్ద రూపాయాలు లేవు, కాని నా స్నేహితురాలు నాకు ఒక కోడిని బహుమానముగా ఇచ్చినది. ఈ ఉదాహరణ కూడ ఖాదియాన్‌లోని ఒక మహిళ తన స్నేహితురాలు ఇచ్చిన కోడిని, కోడి గ్రుడ్డను హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ (ర) వద్దకు తీసువచ్చినట్లుగా వీరు కూడ తీసుకవచ్చి ఒకవేళ జమాఅత్ స్వీకరించదలచినచో ఈ కోడిని వఖ్ఫేజదీద్ చందగా స్వీకరించుమని ప్రాదేయపడిరి. ఆ విధముగా వారు కోడిని చందా క్రింద తీసుకొనిరి. చందా చెల్లించిన తరువాత రల వారిట్లనిరి: నేను మా పిన్నాన్నా విషయంలో చాలా బాధపడుచున్నాను. వారు ఒక్కరే కుటుంబాన్ని పోషించేవారు, కాని అశాంతిని నెలకొల్పుచున్నాడనే కారణంగా వారికి సెనిగాల్‌లో ఏడు సంవత్సరాల జైలు శిక్ష విధించడం జరిగింది. ప్రస్థుతం వారు జైలులోనే ఉన్నారు. వారు నాకు లేఖ కూడ వ్రాసారు. ఆ తరువాత వారు చందా కూడ చెల్లించిరి. మొత్తానికి చందా శుభముల వలన రెండు నెలల తరువాత వారికి ప్రభుత్వం వారి పిన్నాన్నాను క్షమించినట్లు, ప్రస్థుతం జైలు నుండి విడుదల అయినట్లు కూడ సమాచారం అందినది. వారి విడుదలను గూర్చి విన్న ప్రతి ఒక్కరు ఇదొక అద్భుతము. ఇలాంటి నేరంలో విడుదల సాధ్యముకాని విషయమని ఆశ్చర్యమును వ్యక్తపర్చారు. వారి పిన్నాన్నా పేరు లామైన్ జాలు. వారికి వారి అన్న కూతురు వారి విడుదల కోసం చందా చెల్లించినట్లు, నాకు లేఖ వ్రాసినట్లు

అందువలనే వారు విడుదల అయినట్లు తెలియగానే వారు చాలా ప్రభావితులైనారు. ఫలితముగా వారు కూడ అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. ప్రస్తుతం ఫాతిమా జాలు గారు దైవానుగ్రహంతో క్రమం తప్పకుండా చందా చెల్లిస్తున్నారు. ప్రచారం కూడ చేయుచున్నారు. అంతేగాకా చందా శుభముల వలనే వారి పిన్నాన్నా విడుదలైన విషయంను కూడ అందరికి తెల్పుచున్నారు.

ఇలా కేవలం ఆఫ్రికాలోనే కాకుండా అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఈ అభివృద్ధి చెందిన దేశాలలో కూడ అహ్మదీయుల తమ ఉదాహరణలను నెలకొల్పుచున్నారు. ఆస్ట్రేలియా నుండి మన ముబల్లిఫ్ సయ్యద్ వదూద్ గారు ఇలా వ్రాసిరి: మెల్‌బరన్‌లో యూనివర్సిటిలో విద్యాభ్యాసం చేయుచున్న జమాఅత్ యువకుడు తన వాగ్దానం మేరకు చందా వఖ్ఫే జదీద్ చెల్లించెను. కాని జుమా రోజు మరల ధన త్యాగమును గూర్చి సభ్యులకు శ్రద్ధను కల్పించగా ఆ యువకుడు మరల 550 డాలర్‌లు చెల్లించుటకు వాగ్దానం చేసెను. మరుసటి రోజు చందాను చెల్లించెను. ఈ యువకుడు విద్యతో పాటు పార్ట్ టైం జాబ్ కూడ చేసేవాడు. అతనికి ప్రతి 15 రోజులకు ఒకసారి 530 డాలర్‌లు వేతనం లభిస్తుంది. కాని ఆ వారంలో అతనికి 1232 డాలర్‌లు లభించినట్లు తెలిపెను. ఇలాంటి నమ్మకం వారికి లేకుండెను. ఇది కేవలం అల్లాహ్ తాలా మార్గములో ఖర్చు చేయడం వలనే సాధ్యమైనదని తెల్పినారు.

మరల ఫిజి అమీర్ గారు ఇలా వ్రాసిరి: నసర్ వాంగా జమాఅత్‌కు చెందిన ఒక యువకుడిని గూర్చి ఇలా వ్రాసిరి. వారు చాలా స్వచ్ఛతల గలవారు. ఆర్థిక కార్యదర్శిగా బాధ్యతలు కూడ చేపట్టుచుండిరి. వారు చందా చెల్లించిన నాటి నుండి వారి వ్యాపారంలో అల్లాహ్ తాలా లెక్కలేనంత సంపదను హెచ్చించాడు. క్రైస్తవ కుటుంబం నుండి వచ్చిన వారి శ్రీమతి కూడ ధార్మిక సేవా, దైవ మార్గంలో ఖర్చు చేయుట వలన ఇంతటి సంపధ లభించినదని లేనిచో వారి అప్పులే తీరేవి కావని తెల్పినారు.

మరల బెనీన్‌లోని పారాకు ప్రాంతానికి చెందిన ఇనా అనే జమాఅత్ నుండి మన ముఅల్లిమ్ హమీద్ గారు ఇలా వ్రాసిరి: "ఇక్కడి వారు ఎక్కువగా వ్యవసాయం చేస్తుంటారు. ముఖ్య పత్తిని పండిస్తుంటారు. ఈ సంవత్సరం గ్రామస్తులు పత్తిని పత్తి మిల్లుకు పంపించుటకు గ్రామములోని ఒక చోట పెద్ద కుప్పగా ప్రోగు చేసిరి. కాని అనుకోకుండా ఒకరోజు ఆ పత్తి కుప్పకు మంటలు అంటుకున్నాయి. కోట్ల విలుచేసే పత్తి కాలి బూడిద అయింది. ఆ సమయంలో కేవలం జమాఅత్ అహ్మదియ్యకు చెందిన ఒక స్వచ్ఛత గల వ్యక్తి పత్తియే సురక్షితముగా ఉండెను. ప్రాంతీయులు అల్లాహ్ తాలా నీ పత్తిని కాపాడినాడు, ఇది ఒక అద్భుతము అని వారితో అనగా, ఆ అహ్మది మిత్రుడు నేను అహ్మదియుడిని అయినందున మరియు ప్రతి నెల నేను క్రమం తప్పకుండా చందా చెల్లిస్తున్నందున అల్లాహ్ తాలా నా సంపదను కాపాడుననే నమ్మకం నాకు ఉన్నదని సమాధానం ఇచ్చిరి.

కాంగో బ్రెజిల్ నుండి మన ముబల్లిఫ్ గారు ఇలా వ్రాసిరి. మాదమ్ ఆయిషా అనే ఒక మహిళ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తుంది. ఒక రోజు వీరు తన కుమారుడిగో మిషన్ హౌజ్ వచ్చిరి. తన తీవ్రమైన ఆర్థిక సంక్షోభంను గూర్చి విన్నవించుకొనిరి. ఆర్థిక సంక్షోభానికి గల మూలకారణం తన భర్త తనకు చేతి ఖర్చులకు డబ్బులు ఇవ్వకసోవడమే గాకా గతంలో అప్పులు చెల్లించుటకు ప్రభుత్వం వద్ద తీసుకున్న అప్పు వలన వారికి వచ్చే వేతనం సగం మాత్రమే వస్తుంది. వారు అప్పు తీసుకోవడం వలన సగం వేతనమే లభిస్తుంది. భర్త ఏవిధమైన సహాయం అందించడం లేదు. అందుకే చాలా సమస్యలలో చిక్కుకొని ఉండిరి. వారి సమస్యలు విన్న తరువాత సమస్యల పరిష్కారానికి నాకు లేఖ వ్రాయమని సలహా ఇచ్చారు, ఆపై నీ శక్తి సామార్థ్యముల మేరకు క్రమం తప్పకుండా చందా ఇవ్వగలరని నచ్చజెప్పిరి. అందుకు వెంటనే వారు దుఆ కోసం నాకు లేఖ వ్రాయడం జరిగింది, మరియు క్రమం తప్పకుండా చందా చెల్లించడం జరుగుతుంది. తమ కుటుంబ సభ్యుల చందాను కూడా వీరే చెల్లిస్తున్నారు. మరల వారిట్లు తెల్పిరి: కొన్ని రోజులలోనే తన భర్త ఇంటి అద్దే మరియు పిల్లల స్కూల్ ఫీజులు చెల్లించడం మొదలు పెట్టినాడు. మరోవైపు తన తండ్రి ఆస్థి మొత్తాన్ని ఆక్రమించుకొన్న తన పెద్ద సోదరిగా తనకు ఒక లక్ష ఫ్రాంక్స్ సీఫాను పంపించడం జరిగింది. ఈ అహ్మది మహిళ వెంటనే మిషన్ హౌజ్‌కు ఫోన్ చేసి చందా శుభముల వలన నా సమస్యలన్ని దూరమైనాయని తెల్పినది. ఆ తరువాత స్వయముగా మిషన్ హౌజ్‌కు వచ్చి ఆ ధనములో నుండి మరో 10వేల ఫ్రాంక్స్ సీఫా చందాగా చెల్లించడం జరిగింది.

కెనడా సదర్ లజ్నా ఇలా వ్రాసిరి: యూనివర్సిటిలో చదువుకుంటున్న ఒక విద్యార్థి ఇలా తెల్పిరి: ప్రాంతీచ వఖ్ఫే జదీద్ సెక్రటరి నాతో నీవు తప్పకుండా వఖ్ఫేజదీద్ చందాను చెల్లించుమని, ఫలితముగా అల్లాహ్ తాలా నీ సమస్యలను దూరం చేయునని నాకు సూచించిరి. ఆ సమయంలో నా వద్ద కేవలం 50 డాలర్‌లు మాత్రమే ఉండెను. ఒక విద్యార్థిగా నా వద్ద అది పెద్ద మొత్తముగా భావించబడుచుండెను. కాని నేను ఆ నగదును వఖ్ఫే జదీద్ చందాలో చెల్లించాను. దైవ మార్గంలో నేను చందా చెల్లించిన కొన్ని నెలల తరువాత యూనివర్సిటి నుండి నాకు 800ల డాలర్‌లు స్కాలర్‌షిప్‌గా లభించింది. ఈ విధముగా అల్లాహ్ తాలా నాకు నేను చేసిన త్యాగానికి ఎన్నో రెట్లు అధికముగా తిరిగి ధనమును అందించినాడు.

ఈజిప్ట్‌లో అబ్దుర్రహ్మాన్ అనే ఒక మిత్రుడు ఉండెను. బహుశా వారు ఈ విషయమును జూన్ మాసంలో వ్రాసి ఉండవచ్చును. గత శుక్రవారం నా వద్ద 100 ఈజిప్ట్‌కు చెందిన డాలర్‌లు ఉండేవి. అందులో 50 డాలర్‌లు చందా రూపంలో జమాఅత్‌కు చెల్లించాను, మిగితా 50 డాలర్‌లను నేను నా ఖర్చుల కోసం, ప్రయాణ చార్జీల కోసం వెంట బెట్టుకున్నాను. నేను నా ఇంటికి, ప్రాంతానికి దూరముగా ఉండేవాడిని. అల్లాహ్ తాలా కాకుండా నాకు మరెవరు తోడులేరు. సాధారణముగా ఆలస్యముగా వచ్చే జీతము ఈ సారి త్వరగా వచ్చినదని, వెంటనే వేతనం తీసుకోవాలని క్రింది రోజే తెలిసింది. కాని నేను రెండు రోజులు ఆలస్యముగా వెళ్ళి చూడగా, ప్రభుత్వం నా జీతమును 60 శాతం పెంచినదని తెలిసింది. రాబోయే శుక్రవారం నా జీతములో సగం డబ్బును దైవమార్గములో చందాగా ఇవ్వాలని నిశ్చయించుకున్నాను. దైవమార్గములో ఖర్చు చేయు అనుభూతిని చేకూర్చాలని అల్లాహ్ తాలాతో దుఆ చేయగలరు.

భారత దేశ ఇన్స్‌పెక్టర్ సలీమ్ ఖాన్ గారిట్లు వ్రాసిరి. గుజరాత్ రాష్ట్రములోని సంబడియాలా అను జమాఅత్‌కు వెళ్ళి, అక్కడి ఒక మిత్రున్ని ఫోన్ ద్వారా సంప్రదించాను. మేమొక గంటలో మీ దగ్గరికి వచ్చుచున్నామని నేనతనికి తెలిపితిని. ఒక గంట తరువాత మేము చేరుకోగా ఇంకా మాట్లాడుచుండగానే అకస్మాత్తుగా ఇద్దరు వ్యక్తులు వచ్చి వారితో మాట్లాడిరి. అనంతరం వారి రిఫ్రిజిటేర్ ఎత్తుకెళ్ళి పోయిరి. ఇదేమటని నేను వారిని అడిగితిని. వారిట్లు సమాధానమిచ్చిరి. నేడు మీరు వచ్చుచున్నారని తెలిపిరి. కాని ఈనాడు మా వద్ద డబ్బులు ఏమియును లేకుండెను. కనుక ఇంట్లో యున్న రిఫ్రిజిరేటర్‌ను నేను విక్రయించితిని. ఇంత తొందర ఏమిటి ? తిరిగి వుంచుకోగలరని మేము వారితో మనవి చేసితిమి. మా వద్దకు కేంద్రము నుండి ఒకరు వచ్చి ఖాళీ చేతులతో తిరిగి పోవుట సాధ్యము కాదు, రిఫ్రిరిజేటర్ మరల మేము కొనుగోలు చేయగలము. ఇన్‌షాఅల్లాహ్ అని వారనిరి. అల్లాహ్ తఆలా వారి ధనములో శుభము కలిగించుగాక! వారు అద్దె గృహములో యుంటారు. తాపీ పని చేస్తారు. అర్థిక ఇబ్బంది యున్నను అల్లాహ్ తఆలా మార్గములో త్యాగము చేయుటకు వెనుకాడ లేదు.

ఇదే విధముగా భారత దేశము నుండే ఇన్స్‌పెక్టర్ వఖ్ఫే జదీద్ మునవ్వర్ గారిట్లు వ్రాసిరి. యు.పి.లోని జమాఅత్ సాంధన్‌కు నేను వెళ్ళినప్పుడు ఒక స్నేహితుని వద్దకు వఖ్ఫే జదీద్ చందా వసూలు చేయుటకు వెళ్ళియుంటిని. ఇప్పుడు పరిస్థితులు మంచిగా లేవు. మీరు రేపు ఉదయం వచ్చినచో చూద్దామని వారనిరి. మరుసటి రోజు నేను వారింటికి మరల వెళ్ళగా డబ్బులు ఏర్పాటు కాలేదని వారనిరి. దగ్గర నిలచియున్న వారి చిన్న కూతురు ఇదంతా వింటుండెను. ఆమె వచ్చి తండ్రితో ఇట్లనెను. చలి పెరుగుచున్నది, చలి కాలములో నాకు బూట్లు కొనిస్తానని మీరు నాతో వాగ్దనము చేసియుండిరి. నా చలికాలపు బూట్ల కొరకు దాచిపెట్టిన నగదు నాకివ్వండి. అమ్మాయి పట్టు బట్టి తండ్రి నుండి ఆ నగదు తీసుకొనెను. అనంతరం అమ్మాయి ఆ మొత్తమును చందా వఖ్ఫే జదీద్‌లో చెల్లించెను. బూట్లు తరువాత కూడ కొనవచ్చును మొదట మీరు చందా తీసుకోగలరని అనెను. ఇలాంటి కుటుంబాలను, వారి సభ్యుల అవసరాలను దృష్టియందుంచుకోవాలని ఇలాంటి వారిని గూర్చి నేను ముందుగానే అక్కడి వారికి హెచ్చరించాను. వారు ఇవ్వాలనుకున్నా కూడ వారి నుండి తీసుకోకూడదు. కాని కొందరు చందా తీసుకొమ్మని చాలా ఒత్తిడి చేస్తారు. కాని తరువాత ఇలాంటి వారికి తగిన సౌకర్యాలు కల్పించుటకు ప్రయత్నించాలి.

భారత దేశపు వఖ్ఫే జదీద్ ఇన్స్‌పెక్టర్ ఫరీద్ గారిట్లు వ్రాసిరి. నవంబర్ నెలలో ఉత్తర ప్రదేశ్‌లో వఖ్ఫే జదీద్ ఆర్థిక పర్యటనలో వెళ్ళియుంటిని. మీరఠ్ (నగరము) లో కూడ అహ్మది కుటుంబము నివసించుచున్నదని తెలిసినది. చాలా సంవత్సరముల నుండి జమాఅత్‌తో వారి సంప్రదింపులు తెగిపోయియుండెను. వారింటికి చేరుకొని ధన త్యాగము గురించి వారికి శ్రద్ధ కలిపించితిమి. మేము వఖ్ఫే జదీద్‌లో మాత్రమే కాక మిగతా అన్ని చందాలలో చేరాలని కోరుకుంటున్నామని వారనిరి. కనుక వారు ఆదాయము మేరకు అనివార్య చందా వ్రాయించిరి. వెంటనే వఖ్ఫే జదీద్, తహ్‌రీకె జదీద్, ఉపశాఖల చందా బడ్జెట్ కూడ వ్రాయించి, అప్పుడే వఖ్ఫే జదీద్‌లో పదిహేను

వేల రూపాయలు చెల్లించిరి. ఈ విధముగా వఖ్ఫె జదీద్ చందా శుభ పిలుపు వలన ఒక కుటుంబమును అహ్మదియ్య జమాఅత్‌తో మరల జోడించెను. హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఇంతకు ముందు కూడ నేను అనేకసార్లు చెప్పినాను. అలసత్వము మనచే, మన సేవకులచే జరుగును. జమాఅతులను సంప్రదించరు. కొన్ని సార్లు సుదీర్ఘ కాలము వరకు సంప్రదించరు. ప్రజల వద్దకు చేరుటకు వ్యవస్థ మొత్తం క్రియాశీలకం కావలసిన అవసరమున్నది.

నేనీ కొన్ని ఈ సంఘటనలను ప్రస్తావించాను. ధర్మము కొరకు ధన త్యాగముల గురించి మనకు ఇవి సమాచారమందించడమే కాక హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం సత్యము, అహ్మదియ్య జమాఅత్ సత్యము, అది అల్లాహ్ తఆలా తరపున స్థాపించబడినదని కూడ తెలుపును. జమాఅత్ సభ్యుల విశ్వాసము, నమ్మకము అభివృద్ధి చెందునట్లు అల్లాహ్ తఆలా చేయుగాక! వారు అల్లాహ్ తఆలా ప్రీతి పొందుటకు సదా త్యాగములలో ముందడుగు వేయుదురు గాక!

గడిచిన సంవత్సరము వఖ్ఫేజదీద్ చందాలో జమాఅత్ చేసిన తాగ్యాలను గూర్చి, వాటి స్థానములను గూర్చి ఇప్పుడు మీ ముందు ప్రస్తావించెదను.

అల్లాహ్ తఆలా కృపానుసారము 31 డిశంబర్‌తో వఖ్ఫె జదీద్ 60వ ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నది. జనవరి ఒకటి నుండి 61వ ఆర్థిక సం॥ మొదలగుచున్నది. ఈ సం॥ వఖ్ఫె జదీద్‌లో అహ్మదియ్య జమాఅత్ 88 లక్షల 62 వేల పౌండ్ల త్యాగము సమర్పించెను. గత సం॥ కంటే 8 లక్షల 42 వేల పౌండ్లు అధికం. అల్‌హందులిల్లాహ్. పాకిస్తాన్ కాక సామూహిక వసూలు రీత్య అది ఎల్లప్పుడు ముందు వరసలోనే ఉంటుంది. ఇతర ప్రపంచ దేశాలను చూసినచో ఇంగ్లాండ్ మొదటి స్థానములో యున్నది. జర్మనీ రెండవ స్థానంలో యున్నది. తహ్‌రీఖే జదీద్ చందాలో వీటి స్థానాలు భిన్నముగా ఉన్నాయి. అమెరికా మూడవ స్థానంలో, కెనడా నాలుగవ స్థానంలో, భారత దేశము ఐదవ స్థానంలో, ఆస్ట్రేలియా ఆరవ స్థానంలో, మిడిల్ ఈస్ట్‌లోని ఒక జమాఅత్ ఏడవ స్థానంలో, ఇండోనేషియా ఎనిమిదవ స్థానంలో, మిడిల్ ఈస్ట్ మరో జమాఅత్ తొమ్మిదవ స్థానంలో, ఘానా పదవ స్థానంలో యున్నది. ఈ సారి ఘానా చాలా ప్రగతి చెందినది.

స్థానిక కరెన్సీ ప్రకారం గత సం॥ కంటే స్పష్టమైన పెరుగుదల చేసిన దేశములలో ఈ సం॥ కెనడా అందరికంటే ముందున్నది. ఇది చాలా ప్రగతి చెందినది. ఇంకా ఆఫ్రికా దేశములలో నైజేరియా చాలా ప్రగతి చెందినది. 83 శాంత పెంచినది. మాలీ 55 శాతం పెంచినది. సీరాలియోన్ 45 శాతం పెంచినది. కేమరూన్ 45 శాతం పెంచినది. ఘానా 24 శాతం పెంచినది. అనగా గత సం॥ కంటే ఎక్కువ వసూలు చేసినివి.

చేరిన వారి సంఖ్య దృష్ట్యా, వాస్తవానికి చందాదారుల సంఖ్య పెరుగుట చాలా ముఖ్యము. అల్లాహ్ తఆలా కృపానుసారము ఈ సం॥ వఖ్ఫె జదీద్‌లో 16 లక్షల కంటే ఎక్కువ చందాదారులు చేరారు. క్రొత్తగా చేరిన వారి సంఖ్య 2 లక్షల 68 వేలు గలదు. క్రొత్తగా చేరిన వారి సంఖ్యపరంగా నైజేరియా మొదటి స్థానంలో తరువాత సీరాలియోన్, మరల బేనిన్, మరల కేమరూన్, ఆయూరి కోస్ట్, సెనిగాల్, బుర్కీనా ఫాసు, గేంబియా, గనీ బసావ్, కెన్యా, తన్జానియా, జింబాబ్వే యున్నవి. వీరు చాలా పని చేశారు.

వఖ్ఫే జదీద్‌లో రెండు రకాల చందాలు ఉండును. ఒకటి యువకులది, రెండవది బాలలది. యువకుల చందాలలో మొదటి స్థానం పాకిస్తాన్, రెండవ స్థానం కెనడా, మూడవ స్థానం ఆస్ట్రేలియా. ఈ సంవత్సరము కెనడా, ఆస్ట్రేలియా రెండు దేశాలు చాలా శ్రమించాయి. యువకులు మొదటి మూడు స్థానాలలో పాకిస్తాన్ మొదటి స్థానము సాధించినది. అందులో మొదటి స్థానం లాహోర్, రెండవ స్థానం రబ్వాహ్, మూడవ స్థానం కరాచి. జిల్లాల స్థాయిలో చూసినచో మొదటి స్థానం ఇస్లామాబాద్, రావల్‌పిండి, సర్గోదా, గుజరాత్, ఉమర్ కోట్, హైద్రాబాద్, మీర్ పూర్, డేర ఘాజి ఖాన్, కోట్లి కశ్మీర్, కోయిటా.

పాకిస్తాన్‌లో సేకరణ రీత్య చూసినచో మొదటి 10 జమాఅత్‌లు ఇలా గలవు. ఇస్లామాబాద్ పట్టణం, టౌన్‌షిప్, గుల్షన్ ఎక్బాల్ కరాచి, సిమన్ ఆబాద్ లాహోర్, రావల్ పిండి పట్టణము, అజీజాబాద్ కరాచి, దిల్లి గేట్ లాహోర్, మొఘల్‌పూర లాహోర్, సర్‌గోదా పట్టణం, డేరా ఘాజి ఖాన్. బాలుర చందాల దృష్ట్య చూసినచో మొదటి స్థానం లాహోర్, రెండవ స్థానం కరాచి, మూడవ స్థానం రబ్వాహ్, జిల్లాల పరంగా చూసినచో సర్‌గోదా, రావల్‌పిండి, గుజరాత్, ఫైసలా బాద్, హైద్రబాద్, నార్వాల్, డేరా ఘాజి ఖాన్, కోట్లి కశ్మీర్, షేకూపూర, బదీన్.

బ్రిటన్‌కు చెందిన 10 జమాఅత్‌లు ఈ విధముగా గలవు: వవెస్టర్ పార్క్, మస్జిద్ ఫజల్, బ్రమింగమ్ సౌత్, జలంఘమ్, బ్రమింగమ్ వెస్ట్, న్యూ మోల్డన్, గ్లాస్‌గో, ఇస్లామాబాద్, పట్నీ, హీజ్. ప్రాంతాల వారిగా చూసినచో లండన్ బి ప్రథమ స్థానంలో గలదు. లండన్ ఏ రెండవ స్థానంలో, మిడ్‌లిండ్జ్, నార్త్ ఇస్ట్, మిడిల్ సిక్స్, సౌత్ లండన్, ఇస్లామా బాద్ , ఈస్ట్ లండన్, నార్త్ వెస్ట్, హర్ట్స్ (హార్డ్ ఫోర్డ్ షాయర్), స్కాట్‌లాండ్.

అమెరికాలోని 10 స్థానాలు పొందిన జమాఅత్‌లు ఈ విధముగా గలవు. సెలికోన్ వేలి, సియాటల్, డేట్రైయిట్, స్లోర్ స్పింగ్, సెంట్రల్ వర్జీనియా, బోస్టన్, లాస్ ఎంజ్లిస్ ఈస్ట్, డిలిస్, హ్యూస్టన్ నార్త్, లోరల్.

వసూలు ప్రకారంగా చూసినచో కెనడాలోని మొదటి 10 స్థానాలు ఇలా గలవు: వాన్, కేలిగిరి, పీస్ విలేజ్, బ్రిమేటన్, వెంకూర్, మిసి సిగా. పది పెద్ద జమాఅత్‌లు: డ్రాహం, ఎడ్‌మెంటన్ వెస్ట్, సస్కాటోన్ సౌత్, వెండ్‌సర్, బ్రెడ్‌ఫోర్డ్, సస్కాటోన్ నార్త్, మోంట్రియాల్ వెస్ట్, లాయిడ్ మిన్‌స్టర్, ఎడ్‌మెంటన్ ఈస్ట్, ఎబిటన్ ఫోర్డ్. బాలల కార్యాలయము ప్రకారము మొదటి 5 జమాఅత్‌లు ఇలా గలవు. పీస్ విలేజ్, కెలిగిరి, వాన్, వెంకూర్, వెస్టెన్.

భారత దేశములో రాష్ట్రాల వారీగా కేరళ మొదటి స్థానంలో, జమ్మూ-కాశ్మీర్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, ఒడిశా, వెస్ట్ బెంగాల్, పంజాబ్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర తరువాతి స్థానాలలో నిలిచినవి. వసూలు పరంగా భారత దేశములోని జమాఅతులు ఇట్లు గలవు. కాలికట్ మొదటి స్థానంలో, అనంతరం హైద్రాబాద్, పత్తపిరియమ్, ఖాదియాన్, కోల్కత్త, బంగళూరు, కన్నూర్ టౌన్, పైంగాడి, కరులాయి, కరునాగపల్లి గలవు.

ఆస్ట్రేలియాకు చెందిన 10 జమాఅత్‌లు ఇలా గలవు: కాసిల్ హిల్, బర్జ్‌బన్ లోగాన్, మార్జడన్ పార్క్, మలబరన్ లాంగ్ వార్న్, బేరివిక్, పీజిత్, ప్లామ్‌టన్, బ్లాక్ టౌన్, ఎడ్‌లీడ్ సౌత్, కేంబ్రా. బాలల కార్యాలయము ప్రకారం స్థానమును పొందిన ఆస్ట్రేలియాకు చెందిన జమాఅత్‌లు: బర్జ్‌బన్ లోగాన్, పీజిత్, బర్జ్‌బన్ సౌత్, మెల్‌బర్న్ బేరూక్, ఎడిలింద్ సౌత్, మలబర్న్ లాంగ్ వార్న్, ఫ్లెమ్ప్‌టెన్, కాసిల్ హిల్, మార్జ్డన్ పార్క్, మౌంట్ డ్రైవెట్.

అల్లాహ్ తాలా ధన త్యాగాము చేయువారందరి ధనములో, సంతానంలో అసంఖ్యాక శుభములను కల్గించుగాకా!, వారి విశ్వాసం, స్వచ్ఛతను వృద్ధి చేయుగాకా!, ప్రతి ఒక్కరు అల్లాహ్ తాలా ప్రీతికి అనుగుణముగా వారి ఆచరణలు, సంభాషణలు కొనసాగించుగాకా!.

నమాజ్‌ల తరువాత నేనొక ప్రత్యక్ష జనాజ నమాజ్‌ను చదువించెను. గౌ॥ అలి గోహర్ మునవ్వర్ తండ్రి వజిహ్ మునవ్వర్ గారిది. యు.కేలోని ఆల్డర్‌షాట్‌కు చెందిన వారు. 23 డిసంబర్ 2017న తమ కుటుంబముతో జర్మని వెళ్ళుచుండగా కోలన్ పట్టణ సమీపంలో కారు దుర్ఘటణ సంభవించింది. టైర్ పేలిపోంది. ఆ సమయంలో వారి తల్లి గారు కారు నడుచుండెను. 5 సంవత్సరాల వయస్సులో పరమపదించెను. ఇన్నాలిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అలి గోహర్ వఖ్ఫే నౌకు చెందిన బాలుడు. వారి తాతా గారు చౌదరి మునవ్వర్ హఫీజ్ గారు నార్వాల్‌కు చెందిన వారు. వారు అలి అనే పేరును వారి వంశంలోనే ప్రథమ అహ్మదీయులు మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరుడై వారి ముత్తాత హజ్రత్ అలి గౌహర్ పేరుతో కలిపి పెట్టిరి. కాని చి॥ అలి గారి తల్లి తండ్రి గారుగౌ॥ ముహమ్మద్ ఇద్రీస్ గారు హైద్రాబాద్ దక్కన్‌కు చెందినవారు. అలి తల్లి నుస్రత్ జహాం గారు ఇక్కడ ఆంగ్ల ఉత్తర ప్రత్యుత్తరముల బృంధంలో పని చేయుచున్నారు. నేను ముందుగా తెల్పినట్లు దుర్ఘటణ సమయంలో వారి తల్లిగారే కారు నడుపుచుండిరి. అలి గారి అమ్మమ్మ (నాని) గారు కూడ కారులో ప్రయాణిస్తున్నందున వారికి కూడ చాలా గాయాలైనాయి. వారికి ఆసుపత్రిలో వైద్య సేవలు అందిస్తున్నారు. అల్లాహ్ తాలా వారికి మరియు అలిగారి తల్లి దండ్రులకు కూడ ఆయురారోగ్యములు ప్రసాధించుగాకా!, బాలుని తల్లిదండ్రులకు సహనంను, ఓర్పును అందించుగాకా!, అల్లాహ్ తాలా కృప వలన బాలుని తల్లి ఎంతో ధైర్యంతో దుర్ఘటణను జీర్ణించుకున్నారు. బాలలు నిష్కల్మషకులు. అల్లాహ్ తాలా బాలలను వెంటనే స్వర్గములో చేర్చుతాడు. అల్లాహ్ తాలా వారి తల్లిదండ్రులకు సహనంను అనుగ్రహించుగాకా!, వారికి పూర్వము కన్న ఉత్తమమైన ప్రతిఫలము అందించుగాకా! నేను తెల్పినట్లుగా నమాజ్ తరువాత జనాజ నమాజ్ చదువించెదను. నేను బయటి ప్రాంగణములోకి వెళ్ళెదను, మీరందరు మస్జిద్‌లో ఉండి నమాజ్‌లో పాల్గొనగలరు.

×

**సవరణ:** బదర్ తెలుగు వార పత్రిక ప్రచురించిన ప్రత్యేక శీర్షిక " అహ్మదియ్య జమాఅత్ మానవ సేవ " లో హుజూర్ అన్వర్ గారి సందేశమును పుటలో సరిచేసినప్పుడు పొరపాటున సందేశపు కొంత భాగము తల క్రిందులైనదని గుర్తించాము. కావున దానిని సరి చేసి మరల పాఠకులకు అందిస్తున్నాము. దుఆలతో......

లండన్ దివి: 29-09-2017.

**ప్రియమైన బదర్ వార పత్రిక పాఠకులారా!**

**అస్సలాము అలైహికుం వరహ్మతుల్లాహి వబర్ కాతహు.**

బదర్ వార పత్రికకు " అహ్మదియ్య జమాఅత్ మరియు మానవ సేవా" అనే అంశంపై ఒక ప్రత్యేక సంచికను ప్రచురిస్తున్నదని తెలిసి నాకు చాలా సంతోషం కల్గింది. ఈ ప్రచురణను అల్లాహ్ తాలా అన్ని విధాలుగా శుభప్రదము చేయుగాకా!. (ఆమీన్)

ఈ సందర్భమును పురస్కరించుకొని నన్ను ఒక సందేశమును పంపించగలరని కోరడమైనది. కావున నా సందేశమేమనగా, ఇస్లాం ధర్మము మనకు పరస్పర ప్రేమానురాగాలను పంచుకుంటు, ఒకరికొకరు సహకరించుకోవాలని నేర్పుచున్నది. ఈ విషయమును అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా తెలియజేసెను. ............. అనగా ప్రజలకు ప్రయోజనం చేకూర్చు ఏ వస్తువైన అది భూమిపై నిలిచి ఉంటుంది. ఇదే విషయం ఒక హదీస్‌లో ఈ విధముగా కూడ పేర్కొనడం జరిగింది. తన సోదరునికి సహాయం చేసిన వారికి అల్లాహ్ తాలా కూడ సహాయం చేయును.

మనము " అహ్మదియ్య జమాఅత్ మరియు మానవ సేవా" అనే అంశంపై సంభాషించినప్పుడు ఈ కాలంలో అందరి కన్న ప్రత్యేకముగా, ఉన్నతముగా సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం గారి ఆదర్శము మనకు కనిపిస్తుంది. వారి (అ) ఆదర్శనీయుడు, ప్రియతమనాయకుడు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారిని సంపూర్ణముగా అనుసరిస్తూ ప్రజా సేవ చేయడమే వారి (అ) లక్ష్యము, ఉద్దేశము, ఆకాంక్ష అని కూడ ఈ సందర్భముగా చెప్పుకోవచ్చును. అందుకే అప్పుడప్పుడు అనారోగ్యంతో ఉన్నవారిని పరామర్శించడం, అప్పుడప్పుడు వితంతువులకు చేయుతనివ్వడం, అనాథలను ఆదుకోవడం వంటి సేవా కార్యక్రమాలు వారి (అ) జీవితంలో మనకు కనిపిస్తూనే ఉంటాయి. అనేక సార్లు వారు (అ) తమ వ్యక్తి గత వస్తువులను అనగా టోపి, చెప్పులు, దుస్తువులు మొ॥నవి వారి సేవకులకు బహూకరించేవారు. వారు (అ) తమ కుటుంబ సభ్యుల అవసరాల కోసం మందులను కూడ ఇంట్లో సిద్ధముగా ఉంచేవారు. ఒకసారి ఒక బాలిక వారి (అ) ఇంట్లో ఏడుస్తుండగా ముందుగా అన్నం వడ్డించిరి. అయినా కూడ ఏడవడం ఆపనందున వారు (అ) తమ భోజనంను కూడ ఆ బాలికకు తినిపించి నిశబ్దపర్చిరి. ఒక మహిళ అభ్యర్థన మేరకు దారిలో వెళ్ళుచూ ఆమే ఉత్తరమును చదువి వినిపించిరి. మరొక సందర్భములో తన కుమారుడి మరణంతో రోదిస్తున్న ఒక మహిళ బాధను దూరం చేయుటకు వారు (అ) చాలా సమయం వరకు జనాజ నమాజ్ చదువించిరి. అపై వారికి వారి కుమారుడు స్వర్గంలో ప్రవేశించునని శుభవార్తను అందించిరి. మొత్తానికి మానవ జాతి పట్ల సానుభూతి చూపడం, వారికి సేవ చేయడమే వారి (అ) ప్రత్యేక విశిష్టత. ఈ బోధనలనే వారు తమను అనుసరించే వారికి బోధించిరి. అందుకే వారు (అ) బైఅత్ నిబంధనలలో, బైఅత్ చేయువారు " కేవలం అల్లాహ్ ప్రీతి కొరకు మానవ జాతి పట్ల సానుభూతిని చూపెదనని, మరియు సాధ్యమైనంత వరకు దేవుడు ఇచ్చిన శక్తి సామర్థ్యాలన్నింటిని మానవ జాతికి ప్రయోజనం చేకూర్చుటకు ఖర్చు చేయుదును " అనే అంశమును ఒక నిబంధనగా పొందుపర్చిరి. మరల వారు తమ జమాఅత్ సభ్యులకు ఇలా హితోపదేశం చేసిరి:

" సమస్త మానవజాతి పట్ల సానుభూతి చూపడమే నా అభిమతం, ఒకవేళ ఒక వ్యక్తి, తన పొరుగు వాడైన ఒక హైందవుడి గృహము అగ్నికి ఆహుతి అవుచుండగా చూస్తు, ఆ మంటలను ఆర్పుటలో సహకరించనిచో అతడు నా సమాజంలోని వాడు కాదని నేను సత్యమును తెల్పుచున్నాను. అదే విధముగా నా అనుచరులలో ఒక అనుచరుడు ఒక క్రైస్తవుడిని హత్య చేయుచుండగా చూస్తు అతనిని ఆ హంతకుల నుండి కాపాడుటకు ప్రయత్నించనిచో అతడు నా వర్గీయులకు చెందిన వాడు కాదని నేను వాస్తవమును మీకు తెల్పుచున్నాను. " (సిరాజే మునీర్, రూహాని ఖజాయిన్ సంపుటి 12, పుట 28)

వారి (అ) అడుగు జాడలో నడుస్తున్న వారి ప్రియమైన సమాజం కూడ అన్ని రకాల త్యాగాలకు, బలి దానాలకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉంటుంది. ప్రపంచము అంతట వివిధ రకాలుగా మానవజాతి సేవలో నిమగ్నమై ఉన్నది. అంతేగాకా తమ తల్లిదండ్రులకు సేవలు చేసుకోవాలని, పిల్లలకు క్రమ శిక్షణ నేర్పాలని, భార్యపిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని, తప్పు ఒప్పులను సరి చేసుకుంటూ ఒకరికొకరు సర్ధుకపోవాలని, పొరుగు వారితో సత్ప్రవర్తనతో మెలగాలని, పెద్దలను గౌరవించాలని, అనారోగ్యముతో బాధ పడుచున్న వారిని పరామర్శించాలని, అనాథలకు, అభాగ్యులకు చేయూతనివ్వాలని, ప్రజా ప్రయోజన కార్యక్రమాలలో పాలుపంచుకోవాలని సమాజ సభ్యులకు సమయ సందర్భానుసారం పదే పదే హితోపదేశం చేయడం జరుగుతుంది. వీటిపై ఆచరిస్తూ, సభ్యులు ఉద్దేశముతో సమాజ శ్రేయోభిలాషిగా పరివర్తనం చెందుతుంటారు. అహ్మదియ్య జమాఅత్ నిర్వహిస్తున్నటువంటి ఈ సమాజ సేవ ద్వారా ప్రజలలో సమాజం పట్ల గౌరవంను పెంపొందించుటకు దోహదపడుచున్నది.

కొన్ని సామాజిక సేవలు జమాఅత్ వ్యవస్థ పర్యవేక్షణలో సామూహికముగా నిర్వహించడం జరుగుతుంది. అల్లాహ్ అనుగ్రహము వలన అహ్మదియ్య ఖలీఫాల ఆధ్వర్యంలో అనాథలకు, దైవ మార్గములో ఖైదిలైన వారి కుటుంబ సభ్యులకు, అమరత్వం పొందిన వారి కుటుంబ సభ్యులకు, వితంతువులకు జమాఅత్ వ్యవస్థ ద్వారా ఒక ప్రణాళిక బద్ధముగా వారిని ఆదుకోవడం జరుగుతుంది. నిర్భాగ్య అనారోగ్యులకు సహాయం అందిస్తూ, అర్హులైన విద్యార్థులకు నగదు ప్రోత్సహాకాలను అందిస్తుంది. అంతేగాకా పేదవారికి గోదుమలతో పాటు, వంట సామాగ్రిని కూడ అందజేస్తుంది. అర్హులైన వారికి పించనులు ఇస్తూ వారి జీవన భృతికితగిన ఏర్పాట్లు చేస్తుంది. ఇవియే గాకా జమాఅత్ సభ్యులు రక్తదాన శిభిరాలను ఏర్పాటు చేసి, రక్తాన్ని దానము చేయడమే గాకా, వారి మరణం తరువాత వారి అవయవాలను అనగా కన్నులను, మూత్రపిండాలు వంటి వాటిని కూడ ఇతరులకు దానం చేస్తూ సమాజ సేవ చేయుటకు ముందుకు వస్తున్నారు. ఈ సందర్భముగా గుర్తుంచుకోవలసిన మరొక ముఖ్య విషయమేమనగా, అహ్మదియ్య జమాఅత్ కేవలం తమజాతి వారికే తమ సేవలను పరిమితం చేయడం లేదు. ప్రపంచములోని అన్ని ప్రాంతాల ప్రజలకు తమ సేవలను అందిస్తుంది. ఉదా॥ ఆఫ్రికా ఖండపు ప్రజలకు ప్రత్యేకించి, ఇతర ఖండాల ప్రజలకు సాధారణముగా విద్యా, వైద్య సేవలను అందించుటకు వారి వారి దేశాలలో, ప్రాంతాలలో పాఠశాలలను, ఆసుపత్రులను నిర్మిస్తుంది. అనేక ప్రాంతాలలో త్రాగునీటి ఎద్దటిని నివారించుటకు బావులను త్రవించి, విద్యుత్ సదుపాయాలను కల్పించి వారికి మౌలిక సదుపాయాలను సమకూర్చడం జరుగుతుంది. వీటికి చాలా వరకు ధనమును వెచ్చించడం జరుగుతుంది. ఆ ధనమును కూడ మన జమాఅత్ దైవ మార్గములో ఖర్చు చేయుము అనే స్ఫూర్తితో ప్రోగు చేయుచున్నది. ఎందుకనగా ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొని అల్లాహ్ తాలా ప్రీతిని పొందవచ్చునని, తమ నిరాధార సోదరులకు అండగా నిలువవచ్చును అనే శిక్షణను వారికి ఇవ్వడం జరిగింది. హజ్రత్ ముస్లేహ్ మౌఊద్ రజియల్లాహ్ తాలా అనుహు బఖర ఆధ్యాయపు 266వ సూక్తిని విశ్లేషిస్తూ ఇలా తెల్పిరి:

"ఈ సూక్తిలో అల్లాహ్ తాలా దైవ మార్గంలో ఖర్చు చేయుటకు రెండు ఉద్దేశాలను తెలుపడం జరిగింది. ఒకటి అల్లాహ్ తాలా ప్రీతిని పొందడం, రెండవది ............ అనగా అల్లాహ్ తాలా ప్రీతి పాత్రులగుట మరియు జాతి పటిష్టతకు దోహదపడుట. ఎందుకనగా దాన ధర్మాల వలన పేదవారికి అభివృద్ధి చెందుటకు తగిన మార్గాలు సుగుమం అవుతాయి. ఫలితముగా వారు కూడ తమ జాతి పటిష్టతలో భాగస్వాములవుతారు. ఏ జాతి ప్రజలు అధమ స్థాయిలో ఉందురో ఆ జాతి పురోగతి కూడ అధమ స్థాయిలోనే ఉండును. ఎందుకనగా అనగారిన ప్రజలు ఆ జాతి కోసం భారముగా మిలిగి పోవుదురు. ఫలితముగా వారు అభివృద్ధి వైపు అడుగు వేయలేక పోవుదురు. అందువలనే ఈ పశ్చిమ దేశాల ప్రజలకు దేవునిపై ఎలాంటి నమ్మకం, విశ్వాసం లేకున్నను వారి జాతి ప్రగతి పథంలో ముందుండుటకు, అభివృద్ధి చెందుటకు దాన ధర్మాలు చేస్తుంటారు. " (తఫ్సీరే కబీర్, సంపుటి 2, పుట 612)

ఇవియే గాకా ఖలీఫా గారి ప్రత్యేక పర్యవేక్షణలో కూడ ప్రపంచ వ్యాప్తముగా కొన్ని సమాజ సేవలు నిర్వహించబడుతాయి. వాటికి ప్రపంచమంతట మంచి ఆధరణ లభిస్తుంది. వాటిలో హ్యూమానిటి ఫస్ట్ అన్నిటికన్న ముందు వరసలో గలదు. ప్రపంచములో ఎక్కడైన, ఎప్పుడైన ఎలాంటి ప్రకృతి విపత్తులు అనగా తుఫానులు, భూకంపాలు, వరదలు, కరువు కాటకాలు లేదా యుద్ధాల వలన ఏవైన విపత్కర పరిస్థితులు ఎదురైనచో ఆయా ప్రాంతాలకు చేరుకొని అక్కడి ప్రజలకు వెంటనే ఉపశమనం కలుగు విధముగా ఈ శాఖ సహాయమును అందిస్తుంది. ఏది ఏమైనప్పటికి అహ్మదియ్య జమాఅత్ తన విశిష్ట లక్షణముగా మానవసేవను కల్గి ఉన్నది. అల్లాహ్ తాలా ప్రపంచ వ్యాప్తముగా అహ్మదీయులందరికి ఈ మానవ సేవను తమ జీవిత ఉద్దేశముగా గుర్తించు భాగ్యమును కల్గించు గాకా!. (ఆమీన్).

ఇట్లు

**మిర్జా మస్రూర్ అహ్మద్.**

మసీహ్ మౌఊద్ గారి ఐదవ ఉత్తరాధికారి.

( 16 వ పేజి తరువాత చదువుము)
బౌద్ధమతంలో ఇలాంటి సేవా దృక్పథం గలవారు లేరు. అహ్మదియ్య జమాఅత్ ఇమాంను కలసిన తరువాత వారు ఎంతో ఆధ్యాత్మిక వ్యక్తిత్వం గలవారని తెలుసుకున్నాము, ఇతరుల మనోభావాలను, ఆలోచనలను పసిగట్టే అద్భుత నేర్పు కలదని నిస్సంకోచంగా చెప్పవచ్చును. ఇంత పెద్ద సమాజానికి వారు నాయకులైనను, ఒదిగిన లక్షణం వారిలో చాలా గలదు."

హైందవ ధర్మానికి చెంది, ఖాట్మాండ్ విశ్వవిద్యాలయములో తత్వజ్ఞానం మరియు మనస్థతత్వ శాస్త్రమును బోధించు ఆచార్యులు గౌ॥ డాక్టర్ గోవిందా ఉపాధ్యాయే గారు తమ అభిప్రాయమును వ్యక్తపర్చుతు ఇలా తెల్పిరి: "ఇస్లాం, అహ్మదియ్య సమాజం ఉన్నా కూడ ప్రజలు ఎందుకు ఉగ్రవాదులుగా మారుచున్నారనే విషయం నన్ను ఇంకా కలవరపెడుతుంది. అహ్మదియ్య జమాఅత్ సందేశమును నేపాల్ దేశ నలుమూలల వరకు వ్యాపింపజేయవలసిన అవసరం ఉన్నది. అహ్మదియ్య జమాఅత్ మావన జాతికే ఆదర్శవంతమైన సమాజం."

నేపాల్ బృంధ సభ్యులతో హుజూర్ అన్వర్ గారి భేటి గం॥ 1:45 ని॥ వరకు కొనసాగింది. చివరికి బృంధ సభ్యులు హుజూర్ అన్వర్ గారితో ఫోటో దిగే భాగ్యమును పొందారు.

**అమెరికా సభ్యులతో హుజూర్ అన్వర్ గారి భేటి:**

ఆ కార్యక్రమము తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ మహమూద్ ప్రాంగణమునకు వెళ్ళిరి, కార్యక్రమము ప్రకారం అమెరికా నుండి వచ్చిన బృంధ సభ్యులు హుజూర్ అన్వర్ గారితో సమావేశమయ్యారు. ఈ సంవత్సరము అమెరికా నుండి 50 మందితో కూడిన ఒక బృంధం జల్సాలో పాల్గొన్నది.

జల్సా ఏర్పాట్లను గూర్చి హుజూర్ అన్వర్ బృంధ సభ్యులను అడిగి తెలుసుకోగా, సభ్యులు "ఏర్పాట్లన్నియు చాలా బాగా ఉన్నాయని, ఈ జల్సా మాలో ఆధ్యాత్మిక పరివర్తనంనకు కారణమైనదని, ప్రత్యేకించి హుజూర్ అన్వర్ గారి ప్రసంగం మా హృదయాలను ఎంతగానో ప్రభావితం చేశాయి." అని సమాధానం ఇచ్చిరి.

బృంధ సభ్యులలో ఒక నూతన అహ్మదీయుడు కూడ గలడు. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ వారిని ఉద్దేశించి ఇట్లనిరి: "మీ పఠనమును విశృతపర్చుటకు జమాఅత్ లెటరేచర్స్‌ను చదవుము, తమ పఠణములో అధికముగా లెటరేచర్స్‌ను భాగసామ్యము చేసుకొనుము." సభ్యులలో గల అహ్మదీ మహిళ శ్రీమతి జమీలా రొలాష్టడ్ గారు తమ అభిప్రాయాలను ఈ విధముగా వెల్లడించిరి: "నేను జల్సా కార్య క్రమాలన్నింటితో చాలా ప్రభావితురాలి నైయ్యాను. ప్రతి కార్యక్రమము సవ్యముగా కొనసాగుచుండెను. 38వేల మందితో కూడిన సమావేశములో కూర్చునానే భావనయే నాకు రాలేదు. ఇంత పెద్ద ఎత్తులో ప్రజలు ఏకమైనను సౌకర్యాలలో మాత్రం ఎలాంటి చిన్న పొరపాటు కూడ కనిపించలేదు. జల్సాలో నెలకొన్న సోదరభావము కూడ వర్ణణాతీతం. ఎంతో మంది నూతన మహిళలతో నా పరిచయం పెరిగింది. ఎంతో మంది సోదరిమణులతో నాకు ఒక అనుబంధము ఏర్పడింది. అహ్మదియ్య జమాఅత్ ఒక అంతర్జాతీయ్య జమాఅత్ అనే విషయం నేను విన్నాను. కాని ఈ జల్సాలో పాల్గొన్న తరువాత అహ్మదియ్య జమాఅత్ అంతర్జాతీయ స్థాయికి చెందినదని అర్థమైనది. వివిధ దేశాల రంగురంగుల జండాలను ఎగరవేదంను చూసినచో మదిలో ఏదో తెలియని అనుభూతి కల్గినది. జండాలనే గాకా వివిధ దేశాల ప్రజలను కలుసుకోవడం వలన నాతో ఒక నూతనత్వం ఏర్పడినది. ఈ జల్సా జ్ఞాపకాలు జీవితాంతం నాకు గుర్తిండిపోతాయి. ఇదే నా చివరి జల్సా కాకూడదని నేను ప్రార్థిస్తున్నాను, కాని మొదటి జల్సా అనుభూతి జీవితాంతం గుర్తిండిపోతుంది.

అమెరికాకు చెందిన మరొక మిత్రులు ఎహ్‌సాన్ నగ్యూయన్ గారు కూడ ఆ బృంధంలో ఒకరు. వారు జల్సాను గూర్చి తన అభిప్రాయమును తెల్పుచూ ఇట్లనిరి: "జల్సా ఆరంభము నుండి ముగింపు వరకు చాలా బాగా కొనసాగింది. ఎందరో నూతన అహ్మదీయులతో నాకు పరిచయం ఏర్పడింది. హుజూర్ అన్వర్ గారి ఆధ్వర్యములో నమాజ్ సల్పు భాగ్యము లభిస్తుందని నేను కలలో కూడ ఊహించలేదు. నిజానికి ఇదొక అదృష్టము. ఈ నా ప్రయణంలో నాకు ఎలాంటి సమస్యలు తలెత్తలేదు. మరి కొన్ని రోజులు ఇక్కడ ఉండాలని, పదే పదే హుజూర్ గారిని కలువాలనే ఆలోచనయే నన్ను బాధిస్తున్నది.

అమెరికా బృంధ సభ్యులలో ఒక మహిళ అతిథురాలు గలదు. వారి పేరు రాహిలా ఫారూఖ్. వాస్తవానికి వారు హుందురూస్ దేశానికి చెందిన వారు. వారు తమ అభిప్రాయాన్ని తెలియజేస్తూ ఇట్లనిరి: "నేను మొదటి సారిగా ఇలాంటి జల్సాలో పాల్గొన్నాను. కాని ఇకపై ప్రతి సంవత్సరము ఈ జల్సాలో పాల్గొనుటకు కొద్ది కొద్దిగా ధనమును ప్రోగు చేసుకుందును. మనమందరము వివిధ దేశాలకు చెందినవారమైన, వివిధ భాషలను మాట్లాడువారమైన విశ్వాసం, అభిమానం అనే బంధముతో ఒకే కుటుంబముగా వ్యవహరిస్తున్నాము."

అదే విధముగా సున్ని జమాఅత్‌కు చెందిన మరొక అహ్మదీయేతర అమెరికన్ మిత్రులు రాబార్ట్ సలామ్ గారు తమ అభిప్రాయమును ఈ విధముగా వెల్లడించిరి: "ఇంతటి మహత్తర కార్యక్రమానికి ఆహ్వానించినందుకు నేను కృతజ్ఞతలు తెల్పుచున్నాను. ఇంతటి సోదరభావము, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల గల విశ్వాసంను గతంలో నేనెక్కడ ఈ స్థాయిలో చూడలేదు. నేను పొందిన అనుభూతికి హద్దులు లేవు. అల్లాహ్ తాలా మీ అందరికి తగిన ప్రతిఫలము నొసంగుగాకా!. రాబోవు సంవత్సరపు జల్సాలో కూడ పాల్గొనుటకు నేను తప్పకుండా ప్రయత్నిస్తాను."

అమెరికా బృంధంలో గల మరొక మిత్రులు సాజిదుల్లాహ్ తండ్రి ఖలీల్ అబ్దుర్రషీద్ గారు తమ అభిప్రాయాన్ని ఈ విధముగా వ్యక్తపర్చిరి: "ఈ జల్సాలో నేను పొందిన ప్రేమానురాగాలు నా జీవితమంతయు చెరగని గుర్తులుగా మిగిలి పోవును. ఈ ప్రేమానురాగాలను నేను ఇతరులకు కూడ పంచెదను. జల్సా ఏర్పాట్లు నిర్వహించడం ఎంతో అద్భుతకార్యం. జల్సా నిర్వాహణకు ప్రణాళికను సిద్ధం చేయడం, ఆ ప్రణాళిక ఆచరణాత్మక రూపం దాల్చుటకు కృషి చేయడం మన ఊహకందని కఠిన కార్యము."

ఆఫ్రీకాకు చెంది, అమెరికాలో ఉంటున్న ఒక అహ్మది మహిళ అతిథురాలు ఆసిమా వైజ్ గారు కొంత కాలముగా జమాఅత్‌కు దూరముగా ఉంటున్నారు. వారు ఈ జల్సాలో పాల్గొని తమ అభిప్రాయాన్ని ఈ విధముగా వ్యక్తపర్చారు. "అహ్మదియ్య జమాఅత్ ప్రపంచ నలుమూలల వరకు వ్యాపించింది. ఈ వాస్తవాన్ని మనము మన కన్నులతో చూసినచో ఎంతో ఆశ్చర్యము కల్గుతుంది. వర్తమాన ఖలీఫా గారు అనేక విషయాలలో మనకు మార్గదర్శనము చేసిరి. ఆ సూచనలను నేను నా రోజువారి జీవితంలో తప్పక పాటించుటకు ప్రయత్నించెదను. ఈ జల్సా కోసం నేను చేసిన ప్రయాణంను నా జీవితంలోని అత్యంత అద్భుతమైన ఆధ్యాత్మిక ప్రయాణముగా భావించెదను. వాస్తవానికి ఇది నేను జల్సాలో పాల్గొనడం ఇదే మొదటి సారి అయినను చివరిది కాకూడదని దుఆ చేస్తున్నాను. నేను తిరిగి వెళ్ళి నమాజ్‌లు, దుఆలు క్రమం తప్పకుండా చేయుదును. జామియా అహ్మదియ్య, మస్జిద్ ఫజల్, ఇతర ప్రాంతాలలో నా సోదరీమణులు నాకు ఎంతగానో సేవలు చేసిరి. మీ అందరికి నేను మనస్ఫూర్తిగా కృజ్ఞతలు తెల్పుచున్నాను."

ఒక అరబ్ నూతన అహ్మది మిత్రులు తారిఖ్ దజాని గారు తమ శ్రీమతితో (సున్ని వర్గముకు చెందిన వారు) పాటు తమ ముగ్గురు పిల్లలతో జల్సాలో పాల్గొనుటకు వచ్చిరి. వారు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ ఇలా తెల్పిరి: "నేను ఎంతగా ప్రయత్నించినను జల్సా యొక్క ఈ ఆధ్యాత్మిక ప్రభావమును పదాలలో వెల్లడించ లేకపోవుచున్నాను. ఇది పూర్తిగా ఆధ్యాత్మికతతో కూడినది, ఇందులో ప్రాపంచికత ఏ మాత్రము కనిపించలేదు. అందుకోసమే ఈ అనుభూతిని ఎలా వ్యక్తపర్చాలో తెలియడం లేదు. ఇలాంటి అద్భుత అనుభూతిని నేను నా జీవితంలో తొలిసారిగా అనుభవించాను."

అమెరికాకు చెందిన బృంధంలో ముహమ్మద్ దీన్ మరియు హలీమ దీన్ గార్లు ఇరువురు గలరు. వారు వాస్తవానికి గయానా దేశానికి చెందిన వారు. మరియు సున్ని వర్గీయులు. వారివురు తమ అభిప్రాయాలను ఈ విధముగా వ్యక్త పర్చిరి: "సేవకులందరు మా అవసరాలను తీర్చుటకు వారి శక్తికి మించి ప్రయత్నించారు. అహ్మదీయేతరులమైనందున ఈ జల్సా ప్రభావం మా జీవితాంతం మా మదిలో పదిలముగా ఉంటుంది. నలువైపుల గల ప్రేమానురాగాలు, ఆప్యాయత అనుబంధాలు ఐక్యతకు నాంది పలికాయి. ఖలీఫా గారి ప్రసంగాలను వినడం వలన మాలో ఆధ్యాత్మిక సృజించింది. అంతర్జాతీయ బైఅత్ కార్యక్రమము మా అందరిని ఆకట్టుకుంది."

"ఖలీఫాను కలుసుకోవడం ఈ ప్రయాణం యొక్క ప్రత్యేకత. వారిని కలుసుకున్న తరువాత మాలో ప్రశాంత కల్గింది. అవకాశం లభించినచో మరొకసారి కలుసుకోవాలనే ఆకాంక్ష మాలో పెరిగిపోతుంది. జల్సాను విజయవంతం చేయుటకు కృషి చేసిన వారందరికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెల్పుచున్నాము."

2గం॥ 10 ని॥ వరకు అమెరికా బృంధ సభ్యులతో హుజూర్ అన్వర్ గారి సమావేశం కొనసాగింది. చివరికి సభ్యులందరు కలసి హుజూర్ గారితో ఫోటో దిగే భాగ్యమును పొందారు.

**(రాబోవు సంచికలో)**

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 3. Thursday, 08 Feb 2018 Issue No. 6

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadrqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.300/- (Per Issue: 6/- ) (WEIGHT: 20-50, grms / issue)

# జల్సా సాలాన ఇంగ్లాండ్ 2017 సందర్భముగా సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారి కార్యక్రమాలు.

## జమాఅత్ అహ్మదీయ మానవజాతి అంతటికి ఒక ఉదాహరణ.

" నిశ్చయముగా వారు ఈ వైభవోపేతమైన ఆధ్యాత్మిక కార్యనిర్వాహణ కోసం దేవుని ద్వారా ప్రత్యేకముగా సృష్టించబడ్డారు. వారి సంభాషణలు మహత్తరముగా, అసాధారణమైనవిగా, వివేకవంతముతో కూడి ఉన్నవి. పెదాలపై మంత్రముగ్ధులను చేయు చిరునవ్వు చిందిస్తుంది. ఫలితముగా వారితో భేటి అయ్యేవారు వారి శిష్యరికం పుచ్చుకుందురు. ఒకవేళ సత్యధర్మము ఏదైన ఉన్నచో అది కేవలం ఇస్లాం అహ్మదియ్య ధర్మమేనని నా హృదయం సాక్షమిస్తున్నది. " **(హేటి దేశాధ్యక్షుల వారి ప్రతినిధి, జోసెఫ్ పేయిరీ రిచార్డ్ డుప్లాన్ గారు).**

" జమాఅత్ అహ్మదియ్య యొక్క ఇమాం గారితో భేటి అయిన తరువాత వారు ఎంతో ఆధ్యాత్మిక వ్యక్తిత్వం గల వారనే భావన నాలో కల్గింది. ఇతరుల మనోభావాలను, ఉద్రేకములను తెలుసుకునే ప్రావీణ్యత వారికి కలదనుటలో ఎలాంటి సంశయం లేదు. వారు ఇంత పెద్ద జమాఅత్‌కు నాయకులైనప్పటికి వారిలో వినయం అధికముగా గలదు." **(బుద్ధ ధర్మపు అనుచరుడు, ఉపాధ్యాయుడు, నరేష్ షక్య గారు.)**

" ఇస్లాం అహ్మదియ్యత్ ఉన్న తరువాత కూడ ముసల్మానులు ఎందుకు తీవ్రవాదులుగా మారుచున్నారు అనే విషయం నాకు విచిత్రముగా గోచరిస్తున్నది. జమాఅత్ అహ్మదియ్య యొక్క ఈ శాంతి సందేశమును నేపాల్ దేశ నలుమూలల వరకు అందించవలసిన అవసరం ఎంతైన గలదు. జమాఅత్ అహ్మదియ్య మానవ జాతికే ఒక ఆదర్శం."

**(తత్వవేత్త, సైకాలజీ ప్రొఫెసర్, డాక్టర్ గోవిందా ఉపాధ్యాయేగారు. )**

" జల్సా పరిసరాలు ఆధ్యాత్మికతతో నిండిఉన్నవి. సేవలందించే వారికి ఏదో ఒక తెలియని ఆధ్యాత్మిక శక్తి గలదు. దాని ఫలితముగా వారు ఇంతటి భారాన్ని, కష్టాన్ని ఎంతో ఓర్పుతో భరిస్తూ, ఆనందమును అనుభవిస్తూ, తమ విధులను నిర్వహించుటలో దోహదపడుచున్నది. నిశ్చయముగా ఇది ఆధ్యాత్మిక శక్తియే. నేడు జమాఅత్ అహ్మదీయలో కాకుండ మరేక్కడ ఈ దృశ్యం కనిపించదు. హుజూర్ అన్వర్ గారి వైభవమును ఎవరు అంచనా వేయలేరు. హుజూర్ గారితో కరచాలం చేసినచో ఒక ప్రేమ, అభిమానం, ఆత్మస్థైర్యం లభిస్తుంది. హుజూర్ అన్వర్ గారితో భేటి కావడం నేను నమ్మలేని సత్యం. హుజూర్ అన్వర్ ప్రసంగాలు నేటి ప్రపంచ సంక్లిష్ట సమస్యలకు పరిష్కారములు. "

**(గబర్ థామస్ గారు, ప్రొటెస్ట్ చర్చ్ పాస్టరు.)**

**(నివేదిక : అబ్దుల్ మాజిద్ తాహిర్, ఎడిష్నల్ వకీలు త్తబ్షీర్, లండన్.)**

**(జులై 31, 2017. సోమవారం.) 3వ భాగం.**

**నేపాల్ బృంధంతో హుజూర్ అన్వర్ గారి భేటి:**

ఆ తరువాత నేపాల్ నుండి వచ్చిన బృంధసభ్యులు హుజూర్ అన్వర్‌తో భేటి అయ్యే అదృష్ఠమును పొందారు. జల్సా సాలాన యు,కే లో పాల్గొనుటకు నేపాల్ నుండి ఆరు సభ్యులు గల ఒక బృంధం వచ్చింది. ఆ ఆరుగురిలో ముగ్గురు ముస్లిమేతర అతిథులు గలరు. వారిలో ఒకరు డా॥ మీలాన్ మహాజన్ గారు, వీరు బౌద్ధమతస్థులు , మరియు Head of Ear care nepal కాగా, మరొకరు గౌ॥ నరేష్ శక్యా గారు, వీరు కూడ బౌద్ధమత పరిశోదకులు, ఉపాధ్యాయులు. మూడవ అతిథి గౌ॥ డా॥ గోవిందా ఉపాధ్యాయ్ గారు, వీరు హైందవ ధర్మానికి చెందిన వారు. మరియు ఖాట్మాండ్‌కు చెందిన త్రిభువన్ విశ్వవిద్యాయములో తత్వజ్ఞానం మరియు మనస్తత్వ శాస్త్రీయ ఆచార్యులు.

బృంధ సభ్యులు " మేము మొదటి సారిగా ఇస్లాంను గూర్చి తెలుసుకుంటున్నాము" అని తమ అభిప్రాయమును వ్యక్తపర్చగా, హుజూర్ అన్వర్ " అహ్మదియ్య జమాఅత్ స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను ప్రవేశపెట్టును " అని వారికి ధైర్యము నిచ్చిరి.

మరల అతిథులు " జల్సా సాలాన చాలా అద్భుతముగా నిర్వహించడం జరిగింది. ఈ జల్సాతో మేము ఎంతగానో ప్రభావితులమైనాము, 30 వేల మంది ఒకే చోట సమావేశమయ్యే ఇలాంటి దృశ్యమును గతంలో మేము ఎన్నడు చూడలేదు. ఏర్పాట్లన్నియు తాత్కాలికముగా చేసినవైనను, ఎలాంటి లోపాలు కనిపించలేదు. పనులన్ని చాలా చక్కగా, పద్ధతిగా చేసి చూపారు." అని తమ అభిప్రాయమును వ్యక్త పర్చిరి.

అందుకు హుజూర్ అన్వర్ గారు " జల్సా సాలానలో మీరు చూసిన ఏర్పాట్లన్ని స్వచ్ఛమైన ఇస్లాం బోధనలకు ప్రతి రూపాలు." అని సమాధానం ఇచ్చిరి.

బృంధ సభ్యుల బస ఏర్పాట్లు జామియా అహ్మదియ్య లండన్‌లో చేయడం జరిగింది. అతిథులు " మాకు ఎన్నో రకాల సౌకర్యాలను కల్పించి, ఎంతో ఉత్తమమైన సేవలు అందించారని" అక్కడ సేవలందిస్తున్న జామియా విద్యార్థుల సేవలను కొనియాడారు.

ఆపై ప్రొఫేసర్ డా॥ గోవిందా గారు " హుజూర్ అన్వర్ గారి ప్రసంగం నాలో తలెత్తే ప్రశ్నలన్నింటికి సమాధానాలను ఇచ్చిందని, హుజూర్ గారి ప్రసంగం నా విజ్ఞానం, వివేకము పెరుగుదలకు దోహదపడింది " అని తమ అభిప్రాయమును వ్యక్త పర్చిరి.

Head of Ear care nepal గారైన డా॥ మీలాన్ మహాజన్ గారు జల్సాను గూర్చిన తన అభిప్రాయాలను తెల్పుచు ఇట్లనిరి: "జల్సా ఏర్పాట్లన్నింటిని చూసి నేను ఆశ్చర్యపోయాను, ప్రత్యేకించి ఈ పనులన్ని స్వచ్ఛంధముగా చేసారని తెలుసుకున్నాక నా ఆశ్చర్యానికి అవదులు లేకుండా పోయేను. ఇంతటి ఉత్సాహం గల యువకులను చూసినచో ఆశ్చర్యపోవలసిందే. అంతర్జాతీయ బైఅత్ కార్యక్రమము కూడ వర్ణనాతీతం. అహ్మదియ్య జమాఅత్ ఇమామ్ గారిని కలుసుకోవడానికి ముందు, వారు కూడ ఇతర ధార్మిక ప్రాధాన నాయకుల వలే మితభాషి, కఠినత్వం గలవారిని భావించాను. కాని వారితో సంభాషించిన తరువాత వారు ఎంతో వినమ్రత గల వారని, స్నేహపూర్వకముగా సంభాషించు వారని తెలిసింది."

బౌద్ధమత పరిశోధకులు, ఉపధ్యాయులైన గౌ॥ నరేష్ శక్యా గారు తమ శ్రీమతితో జల్సాలో పాల్గొనిరి. వారు కూడ జల్సా సాలానను గూర్చిన తమ అభిప్రాయాలను ఇలా వ్యక్తపర్చిరి: "ఈ జల్సా శుభములు జల్సాలో పాల్గొనుటకు ముందే బహిర్గమైనాయి. ప్రతీది సవ్యముగా, సక్రమముగా కొనసాగుచుండెను. " యువకులు సేవా దృక్పథంను, ఉత్సాహంను చూసి ప్రభావితులై మరల ఇట్లనిరి: " ఈ సేవా దృక్పథం అహ్మదీయ జమాఅత్ మరియు బౌద్ధమత ధర్మమును వేరు చేసి చూపుచున్నది. ఎందుకనగా

( 15 వ పేజిలో చదువుము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz